Regd No: N. 45 / M. 3289

గోలకొండ పత్రిక

సంవత్సరమునకు	౬-౦-౦
ఆరుమాసములకు	౩-౦-౦
విడిపత్రిక	౦-౧-౦

విదేశములకు

సంవత్సరమునకు	౧౪ షిల్లింగులు
ఆరుమాసములకు	౮ ,,

మరా:— ఆరుమాసముల తక్కువ కాలపు చందాకు పత్రిక పంపబడదు.

గోలకొండపత్రిక

103276

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

గమనిక

ఈక్రిందిస్థలములలో గోలకొండపత్రిక విడిప్రతులు విక్రయించబడును.

హైద్రాబాదు

1. ఆంధ్ర బుక్ డిపో, సుల్తాన్ బజారు
2. ఆంధ్రశ్రీకంపెని ,,
3. భారతవస్త్రభాండార్ ,,
4. గణపతిభవన్ ఆబిదురోడ్డు

సికింద్రాబాదు

ఇ. నర్సింలు న్యూస్ ఏజంటు 108 జేమ్సుస్ట్రీటు —చీఫ్ఏజంటు

సంపుటము ౧౨ } హైద్రాబాదు - దక్కన్ ౧౩ ఆజూర్ ౧౩౪౭ ఫ. శా.శ. ౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర ఆశ్వీయుజశు॥౧౪ సోమవారము { సంచిక ౪౫

చీనా జపాను యుద్ధకారణాలు

సామ్రాజ్యతృష్ణకు బలి అవుతున్న చీనా

చీనామధ్యప్రాంతాన్ని పశ్చిమభాగంతో విడదీయాలని జపానునిశ్చయం

నకాయేటునేకా ఆశయం ఫలించేనట్టు ఆసన్నమైంది

యం. యస్. గిరి.

చీనాలో స్వాతంత్ర్య ప్రభుత్వం యేర్పడియున్నది. జాతీయ సైన్యముకలదు. విద్యాధికులు కాయకష్టులున్నారు మొత్తముపై ఒక స్వతంత్ర ప్రభుత్వమునకుండే లక్షణము లన్నియు గలవు. అయినను చీనాస్వతంత్ర దేశముగాలేదు ఎక్కువకక్కువ ఇతరులకవశ పరాజ్యమని చెప్పుటకు వీలుగానున్నది. దీని ప్రత్యేకరేవుప్రదేశములగు షాంఘాయి, హాంగుకాంగు, కొన్నిదేశములలోపల ప్రదేశములు, ఉదాహరణంగా పీకింగు కొన్నిప్రాంతములు, విదేశీయుల స్వాధీనములో ఉన్నవి ఈప్రదేశములను సదా తమస్వాధీనంలో వుంచుకొనటానికి విదేశీయసైన్యం, దానికి సహాయంగా సముద్రసైన్యము, విమానసైన్యం విడిసివుంటుంది. చీనాకు దానిపయిమీదనైనా సంపూర్ణ అధికారాలు సిద్ధించలేవు వ్యాపారపుటోడలే కాకుండా విదేశీయుల మారణకారకములైన యుద్ధపుటోడలు యాంగుసికేనదియందు, మరి కొన్నినదులందు దేశంలోపలికి ౧౫౦౦ మైళ్లు కనుపోతుంటాయి దిగుమతి, ఎగుమతులమీద సుంకంవిధించే అధికారం వివిధ సంధి పత్రాలద్వార చీనాహస్తాల్లోనుండి ఇంచుమించు లాగుకొన్నారు. ఇంతేకాకుండా ఇతరదేశాలవారు ప్రత్యేకసైనిక ప్రదర్శనములను గావించుకొనే హక్కుకూడా సంపాదించుకొన్నారు. ఈవిధంగా దేశస్వాతంత్ర్యంమీద విదేశీయ అధికారం పెంపొందుతున్నది ఇంకో విషయంవల్ల గూడా చీనా సామ్రాజ్యబలాలముందు క్రుంగిపోతున్నది జాతీయ బుణాలు, వాణిజ్యానికి విదేశీయులు పెట్టినపెట్టుబళ్లు, ఇప్పుడుయించుమించుగా పదికోట్ల రూపాయీలు బ్రిటిషువారూ, ౭౦ కోట్ల రూపాయీలు పెట్టుబడిగా పెట్టినారు. ఇంతేకాకుండా ఇతరదేశాలవారుగూడా జాతీయ బుణాలనూ, పెట్టుబళ్లనూ అమితద్రవ్యం చీనామీద వుంచినారు. ఈకారణంచేతనే జపానువారు ఉత్తర రాష్ట్రాల్లో, బ్రిటిషు, ఫ్రాన్సువారు దక్షిణరాష్ట్రాల్లో అంతరంగిక రాజకీయాలందు జోక్యం గలుగ జేసుకుంటుంటారు కేంద్రప్రభుత్వంలో జపాను, బ్రిటను, ఫ్రాన్సు వాటితోపాటు అమెరికావారు గూడా ప్రాముఖ్యంవహించి యున్నారు కాబట్టి చీనా అర్థికంగా స్వతంత్ర దేశంగా లేకపోవటమేకాకుండా దానికి తన ప్రత్యేక జాతీయ సమస్యలలో కూడా ఏమాత్రం అధికారం లేకుండా వున్నది చీనాసరిహద్దులు ఉత్తరం రష్యాతో, దక్షిణపశ్చిమాల్లో బ్రిటిషు, ఫ్రాన్సులకుచెందిన బర్మా, హిందోచీనా, తూర్పున జపాను వలసరాజ్యాలైన కొరియా, ఫార్మోసాలు, అమెరికావలసరాజ్యాలగు ఫిలిప్పైనులతో కలిసివున్నాయి చుట్టుముట్టువున్న ఈ బలాలన్నీ చీనాసమస్యల్లో జోక్యం కల్పించుకొంటూ, దాని అంతరంగిక విషయాల్లోసహా [illegible]

చీనాప్రభుత్వం రాజకీయవర్గాలు

౧౯౧౧ సంవత్సరం విప్లవంతర్వాత సన్‌యాట్‌సేన్ రాజ్యాంగిక ప్రజాప్రభుత్వం స్థాపించ ఒడ్డిపటికీ స్థానిక సైనికాధికారులు, ఉద్యోగులు, వ్యాపారులు, విదేశీయ పెట్టుబడి సాహాయ్యంవల్ల చీనా అధికప్రాంతాలలోపరిపాలనచేస్తూనే వచ్చారు సన్‌యాట్‌సేన్ జీవితకాలంలో దక్షిణపశ్చిమాలలో అతని మూడు సూత్రాలను— జాతీయత, ప్రజాపరిపాలనత్వం, ప్రజాశ్రేయం — అంగీకరింపబడియుండెను చీనాలోని కర్షకులు, కార్మికులు, విద్యార్థులు, యీమూడుసూత్రాలనే నమ్మికొనియుండిరి ౧౯౨౩ లో రష్యా సైనికుల, రాజకీయవేత్తల సహాయంవల్ల పశ్చిమంలో సైనికాధికారులపరిపాలనను అంతరింపజేసి ప్రజాప్రభుత్వాన్ని స్థాపించాలని ఒక ప్రణాళికసిద్ధపరుపబడింది ఈవిధంగా విదేశీయుల అధీనతనుండి విముక్తిపొందడి, జమీందారుల పెట్టుబడిదారులను అణగద్రొక్కి, అప్పుడు మూర్ఖులయ్యే అందుకు ప్రజలో ఉద్రేకంకల్పించాలని ఉద్దేశింపబడింది ఈఆశయంఫలించింది ౧౯౨౭ లో నాన్‌కింగు సైన్యాజాతీయ ప్రభుత్వంరాజధానిగనిగా నేర్పడినది, కాని విదేశీయఅధికారం, సైన్యం సిద్ధంగానేవుండి సామ్రాజ్యబుణాలతో కొన్ని సైనికాధికారుల రాష్ట్రాలు మాత్రమే చేరికొన్నాయి, ఎక్కువరాష్ట్రాలు నామమాత్రంగా కేంద్ర ప్రభుత్వంయొక్క అధీనంలోవున్నాయి జమీందారుల పోత్సహంకూడా నశించలేదు కేంద్ర ప్రభుత్వం తన విశాలశయాన్ని అంటే సన్‌యాట్‌సేన్ మూడు సూత్రాలను అనుసరించి పరిపాలన [illegible] పోయింది

ఈసూత్రాలను స్థాపించడానికి పశ్చిమంలో ప్రభుత్వాన్ని స్వాధీనపరచుకున్నదో దాని పేరు కోమింటాంగు (ప్రజాపక్షముకేక జాతీయవిప్లవపక్షము) ఈపక్షం తన ఉద్యమంలో విజయాన్ని పొందుతున్న కొద్ది అందులో వేరువేరు అభిప్రాయాలుగల మూడువర్గాలు బయలుదేరినవి. ఈపక్షంలోని ఒకవర్గానికి చాంగుకాయిషేకు నాయకుడై ప్రజాసామాన్యసహాయ్యాన్ని పొంది తనకు విజయాన్ని పొందకలిగాడు కోమింటాంగుయొక్క నామపక్షము కొంతకాలంవరకు చీనా మధ్యదేశంలో పరిపాలన చేసింది, విదేశీయ పెట్టుబడిదారులనూ, దేశీయ జమీందారులనూ వ్యతిరేకించుచుండుటవల్ల చాంగుకాయిషేకు పక్షాన్ని వీరు విరోధించుచుండిరి ౧౯౨౮ లో ఈ జాతీయ పక్షానికి రాజ్యవిజయము (ఇదిలో యిదిఅపాయము) చేకూరటంతో ఓ కమ్యూనిస్టు పక్షీయుల రణగ్రస్తంకం ప్రారంభించింది కర్షక, కార్మికుల సంఘాలు ఒకటిగా మూసివేయబడ్డాయి కొంతకాలంలోనే వీరు ప్రవాహతూర్పు దక్షిణ ప్రాంతంలో తమ ప్రభుత్వాన్ని స్థాపించుకో గలిగారు ఇటీవలనే రా వేలమైళ్లప్రదేశాన్ని అక్రమించు కొని తమ ప్రభుత్వాన్ని [illegible] [illegible]

సుమారు పదిసంవత్సరాలనుంచి చీనాలో అంతఃకలహాలు జరుగుతూనేవచ్చాయి ఇందువల్ల నిర్మాణ కార్యక్రమం కొనసాగక పోవటమే కాకుండా దేశమంతటా అశాంతత బెలరేగింది చాంగుకాయిషేకు కార్మికుల ప్రభుత్వము అణచివేసి దేశములో సంఘీభావాన్ని నెలకొల్పనుద్దేశించాడు, కాని అయమాట్లు దాడులు పెంచినా విజయం చేకూరలేదు. ఈమధ్యకాలములో సర్వసాధారణంగా రాజకీయప్రబోధం కఠినంగా జమీందార్ల, సైనికాధికారుల ప్రాబల్యత సన్నగిల్లుతూవచ్చింది పట్టణాలలో, పల్లెలో నివసించే ౪౦ లక్షలప్రజలు, ప్రజా పరిపాలనత్వం, అర్థికసౌష్టవంద్వారా జాతీయాభివృద్ధిని, శ్రేయాన్ని పొందేమార్గం పరిశీలించవ మారంభించింది ఈ భావోద్రేకంమూలాన ప్రజాసామాన్యం జపాను వ్యతిరేకంగా తలయెత్తింది ఇప్పుడు నాన్‌కింగుప్రభుత్వం సైన్యసహాయంతో ప్రజా సామాన్యాన్ని అణగద్రొక్కడానికిమారుగా (౫౦ పదిసంవత్సరములనుండి ఈప్రభుత్వం ఇదేపద్ధతిపై నడుస్తున్నది) ప్రజాపరిపాలనత్వాన్ని ఆచరణలోనికి తేవడం, సామ్రాజ్యాధికారాలను అణగద్రొక్కడం, దేశంలో ఐకమత్యత సంపాదించడం తన గమ్యస్థానం, ముఖ్యాశయంగా యేర్పరచుకున్నట్లు తోస్తున్నది ఇప్పుడు దేశీయ అధికారాలకు ప్రతిపక్షంగా యేకసత్యములో కూడుకొన్న ఒకసంఘం యేర్పడుచున్నది పూర్వంకన్న ఎంతో అధికంగా దీనిలో ప్రజలు చేరుతున్నారు

తిరువాన్కూరులో ప్రభుత్వ కార్యాలయములు

ఉదయం ౭ నుండి ౧౨ వరకుండును

ఈనెల ౧౫వ తేదీనుండి తిరువాన్కూరు సంస్థానమునందు ప్రభుత్వ కార్యాలయము లన్నియు ఉదయం ౭ గంటలనుండి పగలు ౧౨ గంటలవరకుండునని ప్రభుత్వమువారు ప్రకటించిరి. ప్రస్తుతము కార్యాలయములు ౧౧ గంటలనుండి ౫ గంటలవరకు పనిచేయుచున్నవి

ఈకట్టు న్యాయస్థానములకు, పబ్లిక్‌వర్క్సు కార్యాలయములకు, కోశాగారములకు మాత్రము వర్తించదు

ప్రభుత్వమువారు వివిధశాఖలయొక్కయు, కార్యాలయములయొక్కయు అభిప్రాయములను తెలిసికొని బహుశ ఈఅభిప్రాయప్రకారము చేయుదురని [illegible] తెలియుచున్నది.

న్యాయస్థానములు ఉదయమేయుండెడివో న్యాయవాదులకు, పార్టీలకు ఇబ్బందులు కలుగునను కారణమున యిప్పటిమాదిరే యుంచబడినవి

పాలెస్టైనులో మార్షల్‌లా?

జెరూసలం ౧౭ అక్టోబరు

పాలస్టైనందు పరిస్థితులు విషమించనందువలన మార్షల్‌లా ప్రయోగింపవలె లేదని యు, యీ పరిష్కారము హైకమీష్నరు, పోలీసు, సైనికోద్యోగుల ఆలోచనానంతరం జరిగినట్లు రాయిటరువార్తలు తెలుపుచున్నవి.

ఇంతవరకు మరేట్టి విషయము పనికిరాదు తేర్పడనట్లు విశదమగుచున్నది

బ్రిటిషు మోటారులపై బాంబులవర్షము

జపాను అనుకోనివేసినది

షాంఘాయి ౧౭ అక్టోబరు —

మోటారుకారులపై యూనియన్‌జాకు పతాకమున్నను, బ్రిటిషువారివిగా కనబడుచున్నను బాంబులను ప్రయోగించుట అక్రమని బ్రిటిషుఅధికారులు జపాను అధికారులకు తెలియపరచిరి ఈ మోటారులు బ్రిటిషు కార్యాలయమునుండి షాంఘాయికి వెళ్లుచున్నట్లు తెలుపబడలేదని జపానుప్రభుత్వమువారు తెలియపరచిరి

జపాను విమానములనుండి బాంబులు విసురుటవలన కొంతనష్టము వాటిల్లినది

కాంగ్రెసునందు చేరుటకు మహమ్మదీయుల నిశ్చయము

మియామహాసభవారు యెట్టిషరతులులేకయే కాంగ్రెసువారి ఆహ్వానము అంగీకరించుట

లక్నో ౧౭ అక్టోబరు —

ఆల్ యిండియా షియా పొలిటికల్ మహాసభవారెట్టి షరతులులేకయే కాంగ్రెసునందు చేరుటకు తీర్మానించి ముస్లింలీగువారు యీ వారితో విశ్వాసపూరితముగా ప్రవర్తించనందున కాంగ్రెసునందు చేరుచున్నారని విశదపరచబడెను

ప్రతి శాసనసభయందు వ్యక్తిగతపు యెన్నికలు రద్దుపరచి సమిష్టి యెన్నికపద్ధతి అవలంబింపచేయుటకు తీర్మానింపబడినది

అల్పసంఖ్యాకులగు మహమ్మదీయుల పంతము, భారము కాంగ్రెసువారు వహించు టర్వ్యవసరమని విశదపరచుచు మహమ్మదీయులను ముస్లింలీగు ప్రతినిధిత్వము వహించజాలదనియు వెంటనే మహమ్మదీయులలో ప్రబోధమునకలిగించి కాంగ్రెసునందు చేర్పుటకు ఉపసంఘ మొకటి యేర్పరచిరి.

చీనావారి జయము

షాంకింగ్ ౧౬ అక్టోబరు,

ఉత్తరాంధ్రయందు చీనావారు ఉత్సాహముతో ముందు జరుగుచున్నారు చీనావార్తల ప్రకారము చీనావారు గ్రేటువాలును దాటినట్లు తెలియుచున్నది ఇంతేగాదు చాంగ్ యువాన్ ఆక్రమించినట్లు గలదు మరొక చీనా సైనికవర్గము జపానువారిని పారద్రోలించివేయుచున్నది

జపానువారి విషవాయువుల ఫలితము

నాంకింగ్ ౧౭ అక్టోబరు

జపానువారి యుద్ధరంగమున విసరిన విషవాయువులవలన అపారనష్టము వాటిల్లినట్లు, అది హేయమని అంతరాతీయ ఆరోగ్య శాఖా మంత్రి విశదపరచెను

బ్రిటిషు ప్రాతికూల్యము

టోక్యో ౧౫ అక్టోబరు

టోక్యో నగరమందలి బ్రిటిషు ప్రతినిధియగు సర్ రాబర్టు క్రెగల్ తమ అగమ్మతిపత్రము జపాను విదేశాంగ మంత్రియగు హిరోటాకందించెను దీనియందు ౧౭ తేదిన జపానువారు బ్రిటిషువారిపై విసిరించిన బాంబుల వర్షమునకు ప్రాతికూల్యము ప్రకటింపబడినది.

జపాను వారి యుద్దేశము

టోక్యో ౧౫ అక్టోబరు

జపానువారు మనిష్యాపై అధిపత్య మేర్పరచుకొనినట్లు నిశ్చయింపబడినది, ఇది షింగ్‌కు ౧౨౦ మైళ్ల దూరమునగలదు, ఇది సరిహద్దుపై గల నగరము ఇంతవరకు యిది హాపీయి (చీనా) అధిపత్యమున నుండెడిది మనిష్యా మట్టడిసమయమునందు జపానుసైనికులు కొందరు హార్బింగ్లు ముందువెళ్లి ప్రతి ప్రదేశమునందు చీనావారిని శోధించినట్లు తెలియుచున్నది.

షాంఘాయియందు చీనావారు జపానువారితో ఘోరముగా పోరాడ గలిగినను వారిని శోధింపజేసిరని జపాను వార్తలు విశదపరచుచున్నవి

నవాధిపత్యమహాసభ

బ్రసల్సునందు సమావేశము కానున్నది

బ్రసల్స్ ౧౫ అక్టోబరు

నవంబరు మూడవతేదీన బ్రసల్సు నగరమునందు యీ పూసాంతరమున నవాధిపత్యముల మహాసభ—Nine Powers Conference—సమావేశము కానున్నట్లు, బెల్జియం ప్రభుత్వము మహాసభను జయప్రదముగా జరుపుటకు ప్రయత్నించుచున్నట్లుల తెలియుచున్నది.

చీనా జపాను సంధియా?

వాషింగ్టను ౧౪ అక్టోబరు

న్యూయార్కు నగరమునందు ప్రెసిడెంటు రూజువెల్టు మాటలాడుచు మహాసభవారు చీనా జపానువారికి సంధికుదురుటకు ప్రయత్నింపగలరని విశదపరచిరి

ప్రపంచ యాత్రికుడు

(ప్రత్యేక విలేఖరి)

నేను ౧౭ అక్టోబరు ఆదివారం మధ్యాహ్నము ౨ గంటలకు సైకిలుపై ప్రపంచయాత్ర జరుపుచున్న శ్రీ హై యస్ హిర్లేకర్ గారు “గోలకొండ” కార్యాలయమునకు దయచేసిరి సుమారు అరగంటవరకు యిదివరకు దక్షిణదేశ సంచారమునందు కలిగిన అనుభవములను క్లుప్తముగా వివరించిరి వీరు బెజవాడనుండి జగ్గయ్యపేట నందిగామ, సూర్యాపేట, నల్లగొండ మార్గమున హైద్రాబాదు నగరమునకు వచ్చిరి

భిన్నాజార్వాదుర్భముతో వీరు పూనా నగరమునుండి ౧౯౩౫ అక్టోబరు ౧౯వ తేదిన సైకిలుపై ప్రపంచయాత్రకు బయలుదేరిరి ఇంతవరకు వీరు దక్షిణదేశమంతయు— బొంబాయి, మద్రాసు రాజధానులు, దక్షిణ సంస్థానములు, సిలోను మొదలగునవి—తిరిగి సుమారు ౧౦ వేల మైళ్లు ప్రయాణము చేయకలిగిరి

ఈ దక్షిణయాత్రయందు వీరికిగలిగిన అనుభవములన్నియు మద్రాసు నగరమున నుండిన ప్పుడు గ్రంథరూపమున ప్రకటించిరి ఆగ్రంథమునందు వీరికి కనబడిన విచిత్రములు, ఆయాజాతివారి వివరములు, ఆదివి మృగములవలన కలిగిన అనుభవములు చక్కగా వర్ణింపబడియున్నవి.

ఈ రాష్ట్రమందలి ముఖ్య చారిత్రక ప్రదేశములగు వరంగల్లు, ౧ వస్సు, ఔరంగాబాదు, బీదరు, జాల్నా వాద సింహాసనగరు మొదలగునవి చూచి నాగపూరు మార్గాన కలకత్తా వెళ్లగలరని తెలిపిరి

వీరు మంచి యుక్తాహాములగల యువకులు ఆరోగ్యముగా గలరు ప్రజలు, ఉదారాశయులందరు వీరికి సాయమొనర్పు నావశ్యకమని తోచుచున్నది

అఖిలభారత కాంగ్రెసు సంఘసభ

కలకత్తా సమావేశంలో చర్చింపబడే తీర్మానాలు

ఈనెలలో కలకత్తాలో సమావేశము కానున్న అఖిలభారత కాంగ్రెసు సంఘసభలో చాల ముఖ్యవిషయములు విచారింపబడి నిర్ణయింపబడునని తెలియుచున్నది ఉద్యోగస్వీకారము విషయమై కార్యవర్గసభ తీర్మానమువిశదపరచుటయేగాక ఏడు రాష్ట్రములలోని కాంగ్రెసు సంఘములు మంత్రివర్గములయెడ అవలంబించవలసిన వైఖరి నిర్ణయింపబడును

కాంగ్రెసు మంత్రులను విమర్శించుటకు కాంగ్రెసువారలకుగల హక్కు విషయమై అనేక భిన్నాభిప్రాయము లేర్పడుచున్నవి. మంత్రులకు ఉపయోగకరముగా నుండు విమర్శన తోడగినచేకాని ఇటీవల నిర్హేతుకములగు విమర్శనలు గావింపబడుచుండుటచే కొన్ని క్లిష్టములు గలుగుచున్నవి

ఈవిషయమునుగూర్చియే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులగు [illegible] కాంగ్రెసు మంత్రివర్గములచే నిర్వహింపబడు కార్యకలాపముల విషయములను సంపూర్ణముగా గ్రహించి మర్యాద నతిక్రమించకుండ విమర్శించు హక్కుగలదు రాజకీయ కారణములవల్ల తొలగింపబడిన ఉద్యోగులకు నష్టపరిహారము నొసగవలెను గవర్నరు లేకాలలో నాటికి సంకంతు తగ్గించకోవలెను గడచిన పదమూడేండ్లలో అర్థినెన్సులక్రింద జప్తుచేయబడిన మొత్తములను తిరిగియివ్వవలెను మద్రాసు రాజధానివంటి రాజధానులలో వేర్వేరు భాషలు మాట్లాడుప్రజలున్నారు కావున వారి ప్రత్యేకరాష్ట్రములు నేర్పరుపవలెను” అను తీర్మానములను ప్రతిపాదించిరి

రైతులకొరకు కాంగ్రెసు మంత్రివర్గము లేర్పడిన ఏడురాష్ట్రములలో సార్వత్రికముగు పద్ధతియేర్పడునట్లు అనువుగా నుండుటకై ఆచార్య రంగాగారు ఈ సమావేశమునందు కుదూరు ౧౬ సూచనలను ప్రతిపాదించిరి.

ఫెడరేషన్ ప్రతిఘటన

అఖిలభారత సోషియలిస్టు నాయకులగు జయప్రకాశ నారాయణగారు దిగువ తీర్మానము నుపపాదించుచున్నారు.

భారతదేశములో ఫెడరేషను యేర్పడకుండ చేయవలెను రాష్ట్ర ప్రభుత్వముల కృషికి నిరోధము రాజ్యప్రతిపత్తి గలిగియుండుటవల్ల కాంగ్రెసు మంత్రివర్గములుగల రాష్ట్రములందు కార్యనిరోధమును కలుగజేయవలయును.”

ఈ సమస్యనుగూర్చి భూలాభాయి దేశాయి, వల్లభాయి పటేలుగారలు కర్తవ్యములుగాగల ఉపసంఘమువేసిన సమావేశమునందు చర్చకురాగలదు

సంస్థానములలో జోక్యము

భారతదేశీయ సంస్థానముల రాజకీయ, ఆర్థిక స్థితిగతులను తెలిసికొనుటకు విచారణసంఘము లేర్పరచి, సంస్థానప్రజల కథానాన్నమును కాపాడవలెనను తీర్మానమును ఆచార్య ఇంద్రాగారును, “సంస్థానాధిపతుల నిరంకుశ పరిపాలనక్రింద అవలంబింపబడుచున్న నిర్బంధవిధానములు సంస్థానప్రజలకు దుర్భరముగానున్నవి కావున వీనిని ప్రతిఘటించి సంస్థానములలో సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనమునకై కాంగ్రెసువారు ప్రత్యక్షముగా కల్పించుకొని పోరాడి సామ్రాజ్యతత్త్వమును ప్రతిఘటించుట అవశ్యమునకు కోరవలెను” అను తీర్మానము ఎం. ఎన్. రాయిగారును ప్రతిపాదించుచున్నారు.

ఎం. ఎన్. రాయిగారు రాజకీయ [illegible] [illegible] తీర్మానము [illegible] ప్రతిపాదించుచున్నారు

[illegible] కాంగ్రెసు ఉపసంఘ నివేదికలును, వానిపై రాష్ట్రీయ కాంగ్రెసుసంఘముల అభిప్రాయములును సభలో చర్చింపబడును.

మా చిన్న కథ

'సుశీల'

డాక్టరు సి. బి. ఏ. ఆచార్య

I

డాక్టరు నాగభూషణరావుగారు అప్పుడే మద్రాసు నుంచి ప్రాక్టీసు సంపాదించినవారు. అనుభవజ్ఞులు కాకపోయినా మరణించిన ప్రతి రోగీ కూడా వారి దగ్గరనుంచి ప్రశాంతి ఆయన రోగిని తన స్మృతిహస్తాలతో తాకితే నేడు సగం రోగం నయమౌతుంది.

డాక్టరుగారింటి మెయిన్ రోడ్డుమీదనే ఉన్నది "డాక్టరు నాగభూషణరావు" అని పెద్ద అక్షరాల బోర్డు కిందనే ప్రకాశిస్తున్నది. ఇలు అంత పెద్దది కాకపోయినా ఒక సామాన్య సంసారానికి సరిపోయేటట్లు ఉంటుంది.

ముందరి వైపు హాలు కన్సల్టింగ్ రూమే ఒకవైపు విశాలమైన గది. ఆ గదిలో ఒక పక్క వెనుకకూడా వేసివున్న హాల్ మధ్య ఒక పెద్ద టేబిలు, దానిచుట్టూ అయిదారు కుర్చీలు ఒకరినొకరు కూర్చోనే బెంచి ఒక ప్రక్కగా నిండా సీసాలతో నిండివున్న బీరువా సబ్బులకోసం ముఖ్యమైన వస్తువులన్నీ వున్నాయి. గోడలనిండా అలంకరింపబడిన మహాత్మగాంధీ మొదలైన దేశభక్తుల పటాలు తగిలింపబడి చూపరులకెంతో ఆనందంగా వుంటుంది. ఇంకెందుకు! అయ్యో దివ్యభవనం లాగున్నదని చెబితే చాలుననుకుంటాను. ఎక్కడచూచినా పరిశుభ్రముగాను ఏవస్తువు ఎక్కడవుండవలెనో అక్కడ చక్కగా అమర్చబడి వెతుక్కోవల సిన అవసరం లేకుండా వున్నది "ఇల్లుచూసి ఇల్లాలిని చూడు" అన్నట్లు ఇల్లుచూస్తేనే ఇల్లాలియొక్క నేర్పరితనం తెలివితేటలు మొదలైనవి తెలిసిపోతుంది.

మాయిల్లుకూడా డాక్టరుగారింటి ప్రక్కనే వున్నది. క్రొత్తగా ఆయింట్లోకి వచ్చాము పొరుగువాళ్లం మవటంచేత కొద్దిరోజుల్లోనే మాకు డాక్టరుగారి కుటుంబానికి రాకపోకలేర్పడ్డాయి.

II

నాడు మధ్యాహ్నం చివరి రెండు గంటలు ఖాళీ అవటంచేతను శరీరం కొంచెం బడలికగా వుండటంచేతను రెండున్నర గంటలకే ఇంటికి వచ్చివేశాను. వెంటనే డ్రెస్సుతీసి చిరాకుగా వున్నదని స్నానం చేద్దామని పెరట్లోకివెళ్లాను అక్కడ వరండాలో జానకి (మాఅవిడపేరు లెండి) ఎవరో ఇంకోఅవిడ (ఇంచుమించు జానకికన్న కొద్దిగా పెద్దనుకుంటాను) కూర్చొని ఏవేవో లోకాభి రామాయణం చెప్పుకుంటు న్నారు. అనందం వాళ్లదగ్గరనే ఆడుకొంటూ నన్నుచూసి "నాన్నా! నాన్నా!" అని అరిచాడు. నేను స్నానం పూర్తిచేసుకొని గదిలోనికివెళ్లి క్రొపువ్వుకు టూంపిగా "వెళ్లొస్తానండి! కూర్చోండి, వారువచ్చారు, వెళ్లి వస్తాను" అనేమాటలు వినిపించాయి కొనిపనివున్నదని చెబుతూ ఆమె వెళ్లిపోయింది. నేను క్రొపు టుప్పుకొని వరండాలోవున్న పడకకుర్చీమీద వ్రాలివున్నాను. ఇంతలో అనందాన్ని రెండు చేతుల్లో పైకెగురవేస్తూ నాదగ్గరకువచ్చి కాఫీ నాచేతికిచ్చింది జానకి.

"ఏమండీ ఇవ్వాళ యింతతొందరగావచ్చి నేశారు. ఏక్కడైనా కలవలిచ్చారా!"

"శలవు కాదుకానీ, నాకుమాత్రం చివరి రెండుగంటలు ఖాళీ అవటంచేతను, దానికి తోడు కొంచం బడలికగానూవుంటే వచ్చే శాను"

"ఆదాండీ! మహామంచి మేస్టరీనే సంపాదించారండీ! నెలలో ఇరవైరోజులు శలవులే! మావారైతే జీతాలిస్తున్నారండీ మీకు! ఏమి దృష్టమండీ!"

"సరేలే! నీమాటలకేంగాని పగలంతా అలిచి మొత్తుకుంటే యిస్తారు జీతపురాళ్లు. ఊరికేనే యిస్తున్నారా యేం? పోనీలేగాని, ఎవరావిడ నీతో మాట్లాడి వెళ్లిపోయిం దిప్పుడు?

"ఆవిడటండీ! మీకు తెలీదూ! మన యింటి ప్రక్కనేవుండే డాక్టరుగారిభార్య మహాదొడ్డ యిల్లాలు. అంత సంపాదన వున్నదికదా అని ఏమాత్రం గర్వంలేదు. మంచి విద్యావంతురాలుకూడాను. తళతళలాడే ముఖమండలము చూస్తే దేవతామూర్తిలాగే వుంటుంది ఆమె మాటలు ఎంత సేపవిన్నా వినాలనేవుంటుంది ఒకటే మిటీ, ఆమె యందు లేనిసద్గుణాలు న్నాయి. రేపు నన్ను వారింటికి రమ్మన్నారావిడ. వెళ్లనా!" అంటూ ఒక పెద్ద లెక్చరిచ్చింది.

"అలాగే వెళ్లొద్దువుగాని! ఈపూట నాకేమన్నా యింత కాఫీనీళ్లున్నా వున్నాయా!"

"ఓ! ఆ మాటకేసేపు ఇప్పుడు చేసిస్తాను." మీరింత తొందరగావస్తారని నేనేమన్నా కలగన్నానా? అయినా మీకు అల్లాగేకానీయండి" అనందాన్ని ఆడిస్తూ ఇప్పుడే వచ్చేస్తాను" అంటూ లేడిలాగ మాజానకిలోనికి పరుగెత్తింది.

మేము చిన్నప్పటినుంచి ఎంతో ప్రేమగా వుంటున్నాము. జానకి కాపురానికివచ్చి నాలు గేళ్లయినా యింకా చిన్నతనమాత్రం వదల్లేదు నేనుకూడా అట్టే కోప్పడను.

అన్నట్లు అయిదునిముషాల్లో ఫలహారపు పళ్లెం, కప్పుల్లో కాఫీపోసి తెచ్చి టేబిల్మీద పెట్టింది అనందాన్ని మధ్యకూర్చోబెట్టుకొని యిద్దరం ఆకాసా ఆరగించాము. కాఫీతీసుకొని నేను కళ్లుమూసుకొనుండగా జానకి అనందంతో లోపలికి వెళ్లిపోయింది.

III

మరునాడు రాత్రి గం ౧౦ అవేళ.

భోజనంకాగానే నేనా గదిలో ఈజీచైరుమీద వ్రాలి పేపరు చదువుకుంటున్నాను జానకి కూడా భోజనం చేసి, పనులంతా చక్కబెట్టుకొని ఆకులు వక్కలు పట్టుకొని గదిలోనికి వచ్చింది అనందం ఉయ్యాల్లో పడుకొని నిద్రపోతున్నాడు. అకులు నున్నంరాసి తమలపాకులు చుట్టలు అందిస్తూ జానకి నాతో "పాపం సుశీల (డాక్టరుగారిభార్య) చరిత్ర ఎంత జాలికరమైనదండీ! వింటే ఏడుపొస్తుంది కూడాను" అంటూ సానుభూతితో నిట్టూర్చింది.

"ఏం? నేనుకూడా వినొచ్చా!" అన్నాను. వక్కపలుకు కటిక్కు-నకొరుకుతూ?

"ఏం? ఎందుకు వినకూడదు! చెబుతా వినండి" అని ఆమెకథ ఇట్లా చెప్ప నారంభించింది.

"నేను మధ్యాహ్నం సుశీలమ్మగారింటికి వెళ్ళేను నేను వెళ్ళేటప్పటికి ఆమెఏదో పనిచేసుకుంటున్నది నన్నుచూచి ఎంతో గౌరవంతో ఆహ్వానంచేసి పీటవేసి కూర్చోబెట్టింది. కుశల ప్రశ్నలయ్యాక అమాట ఈమాట చెప్పుకుంటూ, మాటమీదమాటవచ్చి ఆమెనుగురించి నేను "మీకేమమ్మా! మీరదృష్టవంతులు. మంచిసంపాదన, దానికితగిన జాగ్రత మొదలైన అన్ని లక్షణాలు వున్నాయి ముఖ్యంగా భార్యభర్త లిద్దరు ఎంతోమంచివారు. మీదవాళ్లంటే ఎంతో దయ. మీవంటివారు వుండటం ఎవాలు అదృష్టం" అని అన్నాను. దానిమీదఆమె "నిజమే, కాదనను. ఇప్పు డదృష్టవంతురాలినే నాకిటువంటి అదృష్టాన్ని కలుగజేసినందుకు భగవంతునికి వందన సహస్రము అర్పిస్తూ మావారు దీర్ఘాయుష్మంతులుగ నుండునట్లనుగ్రహింపవలెనని భగవంతుని వేడుకుంటూవుంటాను. పుట్టిమొదట నేను పడ్డకష్టాల విచారించేటప్పుడు చాలా ఆశ్చర్యపోతాను ఏదో యీ అయిదారు సంవత్సరాలబట్టి సుఖమంటే నేమిటో ఎరుగుదును? అదివరకు కష్టాలు దుఃఖంతప్ప సంతోషమంటేనేది స్వప్నంలోగూడా ఎరుగను." అని ఒదులుచెప్పారావిడ.

"అల్లాగా అండి. అయితే మీపూర్వకథ వినాలనివుంది అభ్యంతరంలేకపోతే చెప్పుతారా?"

"పురాణమా! పుణ్యకథయా! ఎందుకులెండి జరిగిపోయినవిషయాలు జ్ఞాపకానికి తెచ్చుకోవటం అనవసరం. కాని ఆయువంటికష్టాలు శత్రువుకుకూడా కల్పించవద్దని భగవంతుని వేడుకుంటాను"

"చెప్పుదురూ, వినాలనివున్నది." అని గట్టిగా నిర్బంధించాను, అప్పుడామె

తప్పదంటే చెబుతాను. చాలాఓపికతో వినాలి.

మాది అసలు నెల్లూరు. మాతండ్రి చదువుకున్నవాడే గాని పూర్వాచారపరాయణత, గొందరం చాలావున్నది. అచార వ్యవహారాల్లో మహాపట్టుదల ఇంక మా అమ్మకూడా మానాన్నకు తగ్గ ఇల్లాలని చెప్పాలి. మా అన్నయ్యమాత్రం కొంచవరకు సంస్కరణాభిలాషిగా వుండేవాడు మధ్యమధ్య మా నాన్న మా అన్నను అనాచారంగా ఉండొద్దని కోప్పడుతుండేవాడు. వాడూ అట్టే లక్ష్యపెట్టేవాడు కాడు.

ఇల్లాఉండగా నాకు ఏడోయేటానికి ఖర్చు లేనిపెళ్లి చేసివేయ్యాలనే ఉద్దేశ్యంతో పెళ్లి చేశారు. పాపం ఆ సేపట్టుదల పట్టుదలవల్లను నాకు మా అక్కయ్యకు నొక్కసారే పెళ్లిచేసేశారు పాలకీలో ఊరేగేటప్పుడు చాలా సరదాగానే వుండేది. అవిధంగా మహావైభవంగా జరిగిన నాపెళ్లి మా నాయనమ్మ కళ్లజూడటం జరిగింది.

తరువాత పెళ్లయిన మూడు నాలుగు నెలలకే నా మెడలో పుస్తెకట్టిన నలుబడేళ్ల పెళ్లికొడుకు క్షయవ్యాధివల్ల చాల్చి తన్నేశాడు అప్పటికి నాకు ఏడేండ్లుంటాయి. నన్ను ఒడిలో కూర్చోబెట్టుకొని మావాళ్లంతా ఒక్కపెట్టున గోల్లుమన్నారు వాళ్లెందుకేడుస్తున్నారో ఆ సంగతియంతా అప్పుడు నాకు తెలియలేదు వాళ్లనుచూసి నేనుకూడా ఒక్కసారి ఏడ్చాను. తరువాత మరునాడు ఆడుకునేందుకని వీధులోనికివెళ్ళేటప్పటికి ఎవరూ నాదగ్గరకు వచ్చేవాళ్లుకారు. అందరూ నన్ను చూసి కంట తడిపెట్టేవాళ్లే అంతా నన్ను చూపించుకొంటూ గుసగుసలాడేవాళ్లే. ఎవరి నడిగినా ఎవరూ ఏమిచెప్పేవారుకారు. ఇల్లా కొన్నాళ్లు గడిచింది.

మరి నాలుగేళ్లు గడిచేటప్పటికి నేను వ్యస్తురాలినైనాను. తరువాత నాకష్టాన్ని నేను గుర్తించాను. చిన్నప్పుడంతా నన్ను ఎందుకసహ్యించుకొనేవారో అప్పుడు గ్రహించాను అప్పటినుండి నన్ను మావాళ్లు చాలా కట్టుదిట్టంగా ఉంచారు నేను వీధికుమ్మరందాకైనా వెళ్లకూడదు ఎవరైనా సాయంత్రపు మాటల్లో మాగుప్ప గుంటాపుంటే నేను అక్కడ నిలువకూడదు. పుస్తకం చదువుమంటే తప్పు పాటపాడుకుందామంటే కోపం గట్టిగామాట్లాడితే కోపం ఈవిధంగా అన్నివిధాల ఆర్డినెన్సులు ప్రయోగించి నిర్బంధించారు ఏం చేయాలన్నా మా అమ్మకేక అక్కగార్ల అజ్ఞతీసుకోవాలి తెల్లవారి నదికివాత జాము ప్రొద్దెక్కేవరకు ఎవరికి కనుపడకూడదు ఈవిధంగా ఇంట్లో అంతా శత్రువులుగానే ఉన్నారు కాని మా అన్నయ్యమాత్రం నాయందు సానుభూతిచూపించేవాడు. నాకు వేయవలసిన సహాయం వాళ్లకు సాధ్యమైనంతవరకు చేస్తుండేవాడు అందువల్ల నాకేమున్నా కావాలంటే వీళ్లతో చెప్పేదాన్ని. ఒక చీకటిగది, ఒక పక్కమంచం, ఒక చింపిచాప, నాపెట్టె నాబట్టలు నాలుగు, రహస్యంగా మాఅన్నయ్య నాకిచ్చిన పుస్తకాలు. ఇదే నా ప్రపంచకం, అప్రపంచకంలోనే కూపస్థమండూకంలాగు కొట్టుకొంటూండేదాన్ని. ఇల్లా వుండగా కొన్నాళ్లకు మా చెల్లికి పెండ్లియైంది నాకు ఆపెండ్లిలో అయిదురోజుల కఠినశిక్ష విధించారు అవేళకు జ్ఞాపకంవుంటే ఎవరైనా ఒకవిస్తరి నాగది గుమ్మంలో పెట్టేవాళ్లు, జ్ఞాపకం లేకపోతే అదీలేదు ఈకఠినశిక్షలు అనుభవించేకన్న చస్తే మేలనుకున్నాను. కాని మా అన్నయ్యమాత్రం ధైర్యం చెబుతుండేవాడు

పెండ్లి, నాగవల్లి మగసేక మాచెల్లెల్ని వారి అత్తవారు తీసికొనివెళ్ళారు కూడా. మాయింట్లో అంతా వెళ్ళారు, నేను మాఅన్నయ్య కరిసె మిగిలాం. మావరిత ఒయటవ్యటని అందుకల్ల నేనే వంట. నాకు తోడ్కొలుకంగా వీడు దక్కింది ఆ నాలుగురోజులుపాయగా గడిపాను.

మాయింటిప్రక్కనే లక్ష్మమ్మగారనే అవిడ వుండేది ఆమెకు ఒక్క కొడుకుతప్ప ఎవరూ లేరు మాఅన్నయ్యకి అయనకీ చాలా స్నేహం చిన్నప్పటి సహాధ్యాయులుకూడాను అప్పట్లో లక్ష్మమ్మగారికొడుకు మదరాసులో ఆంగ్లేయ వైద్యశాస్త్రము చదువుతూండేవాడు.

నాడు సాయంత్రం మూడుగంటలవేళ ఎవరూ లేరుగదాఅని దొడ్డిదారిని వారింటికి వెళ్ళాను. ఎప్పుడో చిన్నతనంలో ఒకటి రెండుసార్లువెళ్లానో, అంతేవరి ఈమధ్యకాలంలో వెళ్లలేదు. ఆమెమాత్రం సాధారణంగా మాయింటికి రోజూ వస్తూయుండేవారు నా దుస్థితికి చాలావిచారించి నాకు మళ్లీ పెళ్లిచేయవలసినదని మాఅమ్మతోను, మానాన్నతోను పోట్లాడుతుండేవారు. నన్నుచూస్తే ఆమెకెక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చేది పాపం.

నేను వెళ్ళేసరికి లక్ష్మమ్మగారికొడుకు పెరట్లోకివస్తున్నాడు. నన్నుచూడగానే ఆశ్చర్యం కల్గి అట్టే నిలిచి చూస్తున్నాడు నాకు చాలా భయం, సిగ్గు కలిగింది. వెంటనే వెళ్లిపోదామని వెనక్కి తిరిగాను. ఇంతలో లక్ష్మమ్మగారు నన్నుచూచి "సుశీ, శలకమ్మా! రా! అని పిలిచారు. మరి తప్పిందికాదు. లోపలికివచ్చాను అపుడు లక్ష్మమ్మగారు నాతో "ఏం! రాకరాక ఇల్లావొచ్చావు" అన్నారు.

"ఏమీ లేదు, ఇంట్లో తోచకపోతే ఇల్లా వచ్చాను."

"మీఅమ్మా వాళ్ళు ఎప్పుడువస్తారు!"

"ఏమో! నాకు తెలియదు"

ఇంతట్లో లక్ష్మమ్మగారికొడుకు పెరట్లోనుంచి లోపలికివచ్చాడు. నేను లేచి వెళతానన్నాను. వెంటనే లక్ష్మమ్మగారు ఎంతో ఆదరంతో "పరవాలేదులే, ఇలావచ్చి కూర్చో చిన్నప్పుడంతాకలిసి చదువుకునేవాళ్లేగా" అని బుజ్జగించి తనప్రక్కన కూర్చోబెట్టుకొన్నారు.

నాకపరిమితమైన ఆనందం కలిగింది నన్నంత ప్రేమపూర్వకంగా ఆదరించేవాళ్ళెవరూ ఇంతవరకూ కనపడలేదు లక్ష్మమ్మగారి కొడుకు రప్పవాల్చకుండా నావేపే చూస్తున్నాడు. నేను తలెత్తాను, నాచూపులు అతని చూపులతో ఐక్యమైనాయి, నా మనస్సులో ఏదో ఆశ్చర్యకరమైన ఆనందం కలిగింది. ఆవేశపూరితమైన ఉత్సాహం నాకు తెలియకుండానే పుట్టింది. అట్లా ఎంతసేపు చూచానో నాకే తెలియదు అప్పుడే నా దీనస్థితిని గూర్చి తన కొడుకుతో లక్ష్మమ్మగారు వర్ణించిచెప్పినట్లుగా జ్ఞాపకం తల్లి చెప్పినవిషయాల్ని శ్రద్ధగా విని ఏదో ఒక నిశ్చయాభిప్రాయానికివచ్చినట్లుగా తలాడిస్తూ గదిలోనికి వెళ్లిపోయాడు. తరువాత లక్ష్మమ్మగారు తెచ్చిపెట్టిన ఫలహారం తీసుకొన్నాక "వెళ్లొస్తా" నని లేచాను లక్ష్మమ్మగారుకూడా వచ్చేరు. ఆమె కొడుకు గది గుమ్మంవద్దకు వచ్చి నావైపే చూస్తూ నాకు కళ్ళతోనే ఏదో వీడ్కోలిచ్చాడు. అప్రయత్నంగా నాకళ్లుకూడా అటువైపుతిరిగి కృతజ్ఞతాభావం నాకు చెప్పినవి. ఇంటికివస్తూ ఆచూపుల్లో నిమిడియున్న భావాల్ని తలచుకొని నా శరీరం గగుర్పొడిచింది. తలుపువేసుకొని ఇంటికి వచ్చేశాను. నాడుమొదలు నాలో నూతనమైన ఉత్సాహం పుట్టింది నా భవిష్యజ్జీవితంలో ఏమైనా కొంత సుఖపడే అదృష్టం ఉన్నదేమో ననిపించింది.

ఇల్లా కొన్నాళ్లు గడిచిపోయినవి. ఇంట్లో అంతకంతకు నాకు చాలా కష్టమనిపించింది ఇంట్లో ఏపొరపాటు జరిగినా నాదేతప్పు నాయందు ఎవరికీ లక్ష్యంలేదు. నేనేమన్నా అవసరంవుండి ఏవస్తువు అడిగినా ఎవరూ ఇవ్వరు. మధ్య మధ్య మొట్టికాయలు తిట్లు కూడా ప్రారంభమైనాయి. తెల్లవారినతరువాత బాగా ఎండెక్కేవరకు ఎవరికీ కనుపడకూడదు అర్ధంచాలక ఎవరికైనా కనపడితే వా "తెల్లారగానే వాగవతుంది దర్శనం అయింది ఏం ప్రమాదం వస్తుందో కాస్సేపు లోపలన్నా చావరాదూ" అని చీవాట్లు పెడుతుండేవారు అటువంటప్పుడు తలకొట్టు పగలగొట్టుకొని చచ్చిపోదా మనిపించేది మళ్లీ మా అన్నయ్య ఓదార్పులు నన్ను కాపాడుతుండేవి అప్పట్లో నాకు అనుకూలంగా మాఅన్నయ్య లేకపోతే ఎప్పుడో ఆత్మహత్య చేసుకొని యుండేదాన్ని. ఇంట్లో ఎవరోఒకరు ఇక్కడ ఉన్నిందనో, అక్కడ దగ్గిందనో నేరాలెంచేవారే, ఒకనాడు సావిట్లో నిలబడ్డానని మాఅక్కయ్య రెండు మొట్టి కాయలుమొట్టి "వీధిలో నుంచుంటావా! వచ్చే పోయ్యే మొగాళ్ల వేపు చూస్తూ? సిగ్గయినా లేదూ! పాపిదానివా! పో లోపలికి" అని నెట్టింది. నా చీకటిగదిలోకిపోయి నా యిష్టమొచ్చినట్లేడ్చాను. నాఏడుపు అరణ్యరోదన మయింది ఎంతఏడ్చి ఏం ప్రయోజనం? తిట్టేవాళ్ళే! అర్చేవాళ్ళే!

రాత్రి పన్నెండు గంటల సమయం—

అప్పటికంతా ఎక్కడివాళ్లక్కడ నిద్రపోయారు మా అమ్మ నాన్న మాత్రం ఏమిటో మాట్లాడుకుంటున్నారు ఏందాముని తలుపుదగ్గరగావెళ్లాను ఆమాటలు వినేటప్పటికి మరి నా కాళ్లు వడవడవణికిపోయాయి, ఎంత కష్టమైనా భరించవచ్చునుగాని, ఇట్టి కొద్దివయస్సులో తలగొరిగించుకొని వికారంగా నలుగురియెదుట తిరగడంకంటె చచ్చిపోవడమే మేలు. ఇట్టిఆచారమో భగవంతుడా! ఎంత కఠిన హృదయాలు వాళ్లవి. సంఘ దురాచారాల కోసరం కన్నకూతురునైనా బలియివ్వడానికి వెనుదీయని వీరి హృదయము లెంతటి పాషాణ సదృశములో గదా! ఆ విషయం తలచుకొనేటప్పటికి నా వళ్లు వెయ్యితేళ్లు కుట్టినట్లయింది ప్రాణమైనా అర్పిద్దామనుకున్నాగాని అపనికిమాత్రం ఒప్పుకోనవద్దని నిశ్చయించుకొన్నాను.

ఇంకా వుంది మాదుడు

నిజాం రాష్ట్రమునందు ముస్తస్నా జాగీర్లు చేరజాలవు

శాసన సభచే నిర్మింపబడిన శాసనములు ముస్తస్నా జాగీర్లలో ఆచరణయందున్నట్లు భావించ వీలులేదు

హైకోర్టు న్యాయమూర్తుల తీర్పు

("గోలకొండ" విలేఖరి)

ముస్తస్నా జాగీర్లలో మాల్గుజారీ శాసనము అమలులో లేదా? ఇట్టి జాగీరు ప్రజల [illegible] పరిష్కారము మాల్గుజారీ శాసనము [illegible] చేయ వీలు లేదా?

అను శంకయను పరిమళ్ల గోపయ్య, రాం [illegible] ప్రతివాదులుగా గల భూ వివా[illegible] [illegible]

[illegible]

పర్గా—రె ఆసఫియా" అను పదములు ఉపయో గింపబడినవో అచట వానికి బదులుగా "ముబా రిక సుమారా సర్కా—రె ఆలీ" "సర్కా—ర ఆలీ" చేర్చబడవలయును. ..."

ఈ వాక్యముల వలన నిజాం ప్రభుత్వము నేరుగా పరిపాలన గావించుచున్న ప్రదేశము లకే వర్తించియున్నట్లు అర్థము గలుగుచున్నది. [illegible]

ఉన్నతనిర్మాణసౌధము

"విఠల్ నగర"—కాంగ్రెసునగర— శంకుస్థాపన

హరిపురము ౧౫ అక్టోబరు—

సర్దారు వల్లభాయి పటేలుగారు నిన్న ఉద యము హరిపుర కాంగ్రెసు—పటేలునగరము— శంకుస్థాపనోత్సవము తపతీ నదీతీరమున జరిపిరి. సుమారు ౨౦౦౦౦ల రైతులు పరిసరప్రాంతము లనుండి వచ్చియుండిరి. శక్తికొలదిగా ప్రయ త్నించి కాంగ్రెసు సమావేశమును జయప్రద మొనర్చుటకు సర్దారు రైతులప్రబోధించిరి.

హరిపురమునకు బునాదిరాయి, సత్యము, అహింస, వినయము, నిష్కపట్యము, సరళత్వ మునకు స్థిరమైన బునాదిగా గలవని అరించు చున్నానని మహాత్ముడు తన సందేశమున విశద పరచెను.

కాంగ్రెసుతోబాటు గ్రామ ప్రదర్శనము జరుగునవియు, తగుగోష్ఠులు ప్రదర్శనమునందు చేర్చుటకు సర్దారు రైతుల హెచ్చరించెను.

"సర్వ సామాన్యముగా గోచరించు యీ యుత్సవ మతిప్రాముఖ్యమైనది. దీనినుండి చక్కని నగరమేర్పడి గ్రామములతో శాశ్వతమైన ఒక కాంగ్రెసు మహాసమావేశమునకు సాధమేర్పడగలదు. మనము నిర్ణయించిన ఉన్న తలాతి నిర్మాణమున కిట్టినగర మత్యావశ్యకము, రాబోవు సంవత్సరము హరిపురము స్వరాజ్య మార్గమునందొక ముఖ్యమైన మజిలీ నిర్ణయించ గలదనుట నిశ్చయము"ని మహాత్మా తనసందేశ మందెను.

సర్దారు హెచ్చరిక

హరిపురం కాంగ్రెసువలన గుజరాతీక మహోపకారము వహించుటచే ప్రజలందరు తమ [illegible] రైతులందరిని కాంగ్రెసునందు చేరుటకు హెచ్చరించుచు కాంగ్రెసు పతాకమందలి ప్రతిపోను సత్యము, అహింస, సంఘీభావముతో పడిచేయబడినదని ప్రబోధించిరి.

భగవాలాల్ నారోయణ్జీ
అత్తరు వ్యాపారులు
మచ్లీకమాన, హైదరాబాదు
మావద్ద అన్ని విధములైన స్వదేశీ అత్తరు తైలములు, అగరుబత్తీలు, కుంకుమపువ్వు, చాయ బీపిలు అర్థ మొదలగునవి అమ్మబడును.

కావలెను

౧౫ సంవత్సరముల నుండి సుస్థిర మైన వ్యాపారము గల్గి బోనసు యిచ్చు చున్న ఒక గొప్ప భారతీయ భీమా కంపెనీకి, నైజాంరాష్ట్రములో చీఫ్ ఏజంట్లు; అర్గనైజర్లు కావలెను. బాగుగా పనిచేయగల వారలకు, ఉదారమగు కమీషనులు బత్తాలు యివ్వబడును.

దరఖాస్తులు పంపుటకు.

"ప"
C/o నరి అండుకో
చాపెల్‌రోడ్డు గన్‌ఫౌండ్రి
హైదరాబాదు దక్కన్.

చీనావారినిశ్చయము

భాగ్యగనులు జపానువా రాక్రమించుట

పెకింగు ౧౬ అక్టోబరు:—

షిహియా చియాంగ్ చువాంగ్‌ల వద్ద జరిగిన పోరాటమునకు [illegible] చాంగ్‌తియా ప్రదేశములో జపానువారితో యుద్ధముగా పోరాడుటకు నిశ్చయించుకొనినారు. షిహియా చియాంగ్ చువాంగ్ ప్రస్తుతము పూర్తిగా జపానువారి ఆధీనమందు గలదు. చాంగ్‌థియాయందు గొప్ప సైనికపు కట్టుబాటులున్నటుల జపాను సైమా నిమకవలన తెలియవచ్చినది. ఇది చియాంగ్ చువాంగ్‌కు ౧౪౦ మైళ్ళదూరమున గలదు. ఈ నగరమంతయు చీనాసైనికులతో నిండియుం డుటయేగాక దక్షిణప్రాంతములనుండి వీరికి సహాయార్థము సైనికదళములు వచ్చుచున్నవి. చియాంగ్ చువాంగ్‌కు ౨౦ మైళ్ళదూరమునందు గల యుహాకపియాన్ ప్రాంతమువూర్తిగా జపానువారి ఆధీనమునందున్నటుల జపాను పత్రికలు తెలుపుచున్నవి. సమీపమందలి బొగ్గు గనుల ప్రదేశము పిరాక్రమించుకొనినటుల తెలియుచున్నది.

రామలీలోత్సవములో ముసల్మానులు పాల్గొననిశ్చయించుకొనుట

[illegible]

ల్మానువారలు హాజరైన నౌకసభలో ముస ల్మాను నాయకులు నేకులు హిందువులు రామ లీలోత్సవములో ఏసమయమునగాని మసీదుల యొదుట వాద్యాలు వాయించుకొనుటకు తమ అభ్యంతరమేమియు లేదనియు, రామలీల అందులో పాల్గొనగలమనియు ఉపన్యసించు చు తెలిపిరి. అధికారులునూడ ఒకతెగకు ఇంకొక తెగకును కలహములు కల్పించు దుష్టులందరకుల మాటలను వినకొందుర గాకయని అరించిరి.

ఫీలుఖానాలో ౧౩ చక్కని ప్లాట్ల గొప్పవేలము

ఆదివారము ౧౯ ఆజూరు ౧౩౪౭ ఫసలీకి సరియగు ౧౯ మార్చి ౧౩౪౮.. హిజ్రీ తేదిన ఉదయము ౧౦ గంటలకు నగరాభివృద్ధి (సిటీ యింప్రూమెంటు) శాఖవారి ౧౩ ప్లాట్లు, అన్నియు రోడ్డు పైననే గలవు. ప్రదేశమునందే వెలనిర్ణ యములేక వేలమువేయబడును, వివర ములు ప్రత్యేకముగా ప్రకటించిన నోటీసు ప్లాను (నక్షా) చూడవచ్చును.

మహమ్మదు అబ్దుల్ అజీజుఖాన్
అక్షనర్సు ఆబిదురోడ్డు,
ఫోన్ నం ౮౨౩.

ఆంధ్రహరిజనుల తిరువాన్కూరుయాత్ర

తిరువాన్కూరు మహారాజాగారు తమ ప్రభు త్వమునకు అధికారముగల దేవాలయములన్నిం టిలోకి హరిజనులను రానిచ్చుటకై గావించిన ప్రకటనఫలితమును కంద్లారణాది, భారతదేశ మందలి ఇతరభాగములలో ఆనందోత్సవము వ్యాపింపజేయుటకై మాగంటి బాపినీడుగారి నాయకత్వమున ఆంధ్ర హరిజనులకొందరు తిరువాన్కూరుకు యాత్రకై పోవుచున్నారు. బాపినీడుగారు మదరాసుమంత్రుల పార్లమెం టరీ కార్యదర్శులలో నొకరుమాత్రమేగాక, ఆంధ్రరాష్ట్ర హరిజన సేవకసంఘ కార్యదర్శి కూడ నైయున్నారు. పార్టీలో మదరాసు శాసనసభలోని హరిజన సభ్యులుందురు.

పోలీసువారికి బక్షీసు లిచ్చుట నిషేధింప బడినది

బొంబాయి ౧౫ అక్టోబరు.

ప్రజలనుండి పోలీసువారు యినాములు, బక్షీసులు తీసుకొనుటగాని, అంగీకరించుట పూ ర్తిగా నిషేధింప బడుచున్నది. సర్వసామాన్య ముగా దీపావళి మొదలగు పండుగ పర్వముల [illegible]

[illegible]

[illegible] ఎంతేరించుటకు ఇంతవరకు ప్రాంతి [illegible] చెప్పుటకు వివరింపబడలేదు. కొన్ని ప్రజలు మాల్గుజారి విషయములలోతప్ప [illegible] దు దరఖాస్తులకు సాంప్రతించుట అవసరము లేదని ప్రకటన కాళ్ళవారు తెలుపుచున్నారు.

ప్రభుత్వమువారికిచ్చు దరఖాస్తులకు టికటనవసరము

[illegible]

"సుశీల"

ఎ. న. పేజి తమిరాయి

అప్పటికి రాత్రి రెండుగంటలయింది. అందరూ గాఢ నిద్రాపరవశులై యున్నారు. నందడి చేయకుండా మెల్లిగా లేచి పెరటివైపు తలుపు తెరచిపెట్టి నూతివద్దకు వచ్చాను. భగవంతుని తలచుకొని మనస్సును రాయి చేసుకొని నూతిగట్టెక్కుతున్నప్పటికి కళ్లు తిరిగాయి. వెంటనే స్పృహతప్పి పడిపోయాను.

నాకు తెలివి వచ్చేటప్పటికి చూద్దునుగదా నేను లక్ష్మమ్మగారి కొడుకు వడిలో వున్నాను. ఆయన నాకు శైత్యోపచారం చేస్తున్నాడు. ఆ దృశ్యం చూచేటప్పటికి నాకు చాలా ఆశ్చర్యం, భయం, సిగ్గు కలిగాయి. వెంటనే లేచిపోయాను. వెంటనే ఆయన నన్ను వారించి పట్టుకొని భయంలేదు, కూర్చో. నీకేమి ఏమయ్యిందో గదా, విచారణంగా ఆత్మహత్య చేసుకొనియుండువుగదా, ఇంత అర్ధరాత్రివేళ పెరట్లోకి వస్తున్నదేమోఅని ఆలోచించి కదలకుండా అక్కడే నిలబడి చూచేటప్పటికి నువ్వు నూతి గట్టెక్కి భగవద్ధ్యానం చేస్తున్నావు. వెంటనే నాగుండె జల్లుమన్నది...

[illegible]

రాష్ట్రీయవార్తలు

మద్యపాన నిర్మూలన ప్రయత్నము

క్షామ బాధితులకు ప్రధానోపాధ్యాయుల సహాయము

(ఒక విలేఖరి)

జీవరిపేట 2 ఆజూరు

ఇది మహబూబునగరము జిల్లాలో చేరిన గ్రామము. పకొండ వర్షములు లేనందున యీ ప్రాంతమునందు క్షామము యేర్పడినది పశువు లకు మేత లేకుండుటయేగాక ప్రజలకు సహితము ధాన్యము చిక్కుటలేదు. ధనము కూర్చుకొనుటకు సమయ మేతెంచినదని గ్రామమందలి వర్తకులు తమ యొద్దనుండిన ధాన్యమును చాలా ప్రియముగా విక్రయించుట మొదలిడిరి. రొన్నలు రూపాయికి ౫ సేరులు మాత్ర మతికష్ట నిష్ఠురములపై విక్రయించుట చూచి యీ గ్రామమందలి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ...

ఖద్దరు ధారణ

ఆరోగ్యవారమునందు యువకులు పాల్గొనుట

(స్వకీయ విలేఖరి)

మెదకు 3 ఆజూరు

స్థానిక యున్నత పాఠశాల, నిజామాబాద యున్నత పాఠశాల విద్యార్థులకు జరిగిన పోటీలో నిజామాబాద విద్యార్థులు ఫుటుబాలు, హాకీ ఖేలనమునందు జయమొందిరి. వాలీబాల్ మ్యాచినందు మాత్రము స్థానిక విద్యార్థులు గెలిచిరి. అటనున్నయుముందు నిజామాబాద విద్యార్థులు అల్లరిచేయుచున్నను ఉపాధ్యాయులు మౌనము వహించియుండుట శోచనీయము.

విజయదశమి ఖద్దరు

స్థానిక పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ఉద్యోగస్థులందరు ఖద్దరువస్త్రములు ధరించి శమీదర్శనమునకు వెళ్లిరి. ముందు ఖద్దరును మాత్రమే వాడుటకు దీక్ష వహించినట్లుల చెలియుచున్నది. ...

జాదు గృహము

గ్రంథాలయము

ఆరోగ్యవారము

జిల్లా సంఘ స్థాపన ప్రయత్నము

యిస్తెహారు

యిస్తెహారు మహాకమా నజామతు అబుకారి ముమాలిక మహరూస ...

...

పదదుగారు నాజం
అబుకారి సేగ జాగీరాత్

రెండు రత్నములు
పుంసత్వఖర్జూరము
అమృత తైల

రాజవైద్య H M కమాలొద్దీన్

సుప్రసిద్ధ లోకోపకారము
కస్తూరి మాత్రలు

శ్రీసీతారాఘవ ఔషధాలయం
మైసూరు
ఏజంట్లు—చార్మినారు
హైద్రాబాదు దక్కన

యునాని వైద్య సారము

రాజవైద్య H M కమాలొద్దీన్

గోలకొండపత్రిక

ఈశ్వరనామ సం॥ర ఆశ్వీయుజ బ॥౧౪

సోమవారము

ఉద్యోగస్థుల జీతముల కోత

మైసూరు శాసనసభ యొక్క దసరా సమావేశములో ప్రవేశపెట్టదలచిన తీర్మానములలో కొన్ని రాష్ట్రములోని రైతులస్థితిని బాగుచేయుదుద్దేశ్యముతో పరిపాలన ఖర్చులను తగ్గింపదలచి మంత్రుల జీతములను నెల ౧ కి రూ ౫౦౦ లకును, తక్కిన గొప్ప ఉద్యోగస్థుల జీతములను మన రాసు రాష్ట్రములో ఇపుడు అధికార మందున్న మంత్రివర్గమువారి నిర్ణయము మేరకును తగ్గించుటకై సూచించుచున్నవి.

మైసూరుసంస్థానములోకూడ ప్రభుత్వోద్యోగుల జీతములను తగ్గించవలసిన అవసరమును ప్రజానాయకులు గుర్తించుటశుభావహము.

హిందూ దేశములో నానా ప్రాంతములందు సర్కారీ ఉద్యోగులకు అపూర్వ సౌకర్యములు కలిగింపబడుచున్నవను నభిప్రాయము ప్రబలిపోయినది. అన్ని దేశములలో భారతదేశము దరిద్రాతిదరిద్ర దేశమని ఆర్థికవేత్తల నిర్ణయము. బ్రిటిషు ప్రభుత్వ ఉద్యోగియైనట్టి ఫిండ్లే షీరాసుగారి అభిప్రాయము నహితమదే యనుట పాఠకులకు విదితము.

ఇటీవల మాపత్రికలో ప్రపంచమందలి ఇతరదేశముల ముఖ్యోద్యోగుల జీతముల వివరములు ప్రకటింపబడెను. అదియు మనభారతదేశములోని ఉద్యోగుల జీతములు మిత్రిమీరినవని విశదపరచుచున్నది.

పశ్చిమ ఖండములందలి అనేకదేశములలో మనదేశముకన్న తక్కువ జీతములే ఉద్యోగుల కిచ్చుచున్నారు. ఏషియాఖండములోని జపాను మనకన్న యెన్నియో రెట్లధికముగా వృద్ధిపొందిన దేశము. అట్టిదేశములో నహితము ఉద్యోగులజీతములు చాల తక్కువ.

ఇప్పుడు ఉద్యోగుల జీతములు తగ్గించుటకు ముఖ్యకారణము మనదేశపు ఆర్థికస్థితి యుద్ధమునకన్న పూర్వస్థితిలోనికి వచ్చుటయే.

మనదేశములో ౧౯౧౪ సం॥ రపు యుద్ధమునకు పూర్వము ప్రతి వస్తువు కూడ చౌకగా దొరకుచుండెను. యుద్ధకాలములో చాల వస్తువులధర అపారముగా పెరిగిపోయెను. తుదకు యుద్ధము ముగిసినతర్వాత అయిదారేండ్లవరకు దేశములో వస్తువులధర అపరిమితముగా హెచ్చుగుటయు, కూలీలు కౌళర్లు, జీతాలు మున్నగునవి కూడ అపరిమితముగా హెచ్చుచూ వచ్చెను. ఆసందర్భములో సర్కారీ ఉద్యోగుల జీతములుకూడ హెచ్చింపవలసివచ్చెను. కాని సుమారు ౧౦ సంవత్సరములనుండి ధరలన్నియుపడిపోయినవి. భారతీయులకు వ్యాపారమందు, వ్యవసాయమందు, ఎంచుమించుగా అన్నివిషయములందు నష్టములు కలుగుచువచ్చెను. ధరలన్నియు ౧౯౧౪ వ సంవత్సరమునకు పూర్వము అనగా యుద్ధమునకు పూర్వస్థితులలోనికి వచ్చెను.

కాలేపండితులు "Indian National finance" "ఇండియాయొక్క జాతీయ ఆర్థికస్థితి" అను గ్రంథములో నిట్లు వ్రాసియున్నారు.

హిందూస్థానముయొక్క కోస్తావ్యాపారము కోట్లరూపాయలు.

దిగుమతులు

యుద్ధానికిపూర్వము	౧౯౮.౮
యుద్ధకాలములో	౧౯౮ ౩
యుద్ధానంతరం	౩౨౦.౩
౧౯౩౦ లో	౨౨౬ ౫
౧౯౩౧ లో	౧౯౯.౯

ఎగుమతులు

యుద్ధానికిపూర్వము	౨౩౨ ౫
యుద్ధకాలములో	౨౩౩.౧
యుద్ధానంతరం	౩౧౯.౬
౧౯౩౦ లో	౩౨౪.౧
౧౯౩౧ లో	౨౬౦.౫

౧౯౧౩ లో ౪౩౨.౫ కోట్లరూపాయల వ్యాపారము

౧౯౩౧ లో ౪౬౦ ౪ "

ఇంచుమించు ఒకటే!

ఈ లెక్కలు ౧౯౩౧ సంవత్సరమునాటివి. ఈ ౬ వేండ్లలోపల ఇంకను దిగిపోయినవి. ధాన్యముధరలు ఇంకనుపడిపోయినవి. బంగారు ఈ ఆరు వేండ్లలోపల కోట్లానుకోట్లు విలువగలది దేశమునుండి బయటికిపోయెను. భారతీయులు కాచుకొన్నది, పూడ్చుకొన్నది స్త్రీలపై పెట్టినది అన్నివిధములగు బంగారును అమ్ముకొనిరి. భారతీయులు బంగారు పూడ్చిపెట్టుకొని పైకి దారిద్ర్యమును ప్రకటించువారని పాశ్చాత్యులు ప్రబలింపజేసినమాట నమ్మినను అన్నిమార్గములు తప్పినసేదా అట్టి పూడ్చిపెట్టిన బంగారును అమ్ముకొనవలసిన దుస్థితి సంభవించినది! అట్టిచో సుమారు ౩౦౦ కోట్లవిలువగల బంగారు మనదేశము నుండి పోయెననిన భారతీయులస్థితి ఎంత హీనస్థితికివచ్చెనదో వేరుగా చెప్పవలసినది లేదు.

ఇట్లు వచ్చినను బ్రిటిషిండియాలో నేమి, దేశీయ సంస్థానములలో నేమి ఉద్యోగుల జీతములలో మాత్రము ఏమియు కోతలు పడకపోయెను.

ఈపరిస్థితులన్నింటిని సమాలోచనముచేసిన తర్వాత మనదేశములో ప్రభుత్వోద్యోగులకు నెల ౧ కి రు ౫౦౦ ల జీతము నిర్ణయించినను చాల ఎక్కువయేయగును. విఖ్యాత ఆర్థికశాస్త్రపండితులగు ప్రొఫెసర్ కె. టి. షాగారు చెప్పినమాట అయుక్తమనిపించదు ఇది ఆచరణ సాధ్యము కాదను వంతయునుకూడ ఇపుడు బ్రిటిషిండియాలోని రాష్ట్రప్రభుత్వములు దీనివలన అణపుటయే తొలగించుచున్నది.

ఈదేశములో ప్రతిమనిషి సగటు దినాదాయము ఒక అణా ఏడుపైసలైనప్పుడు నెలఆదాయము ౩ రూపాయలకు మించనప్పుడు నెలకు ౫౦౦ రూపాయలు లభించునదనిన మేరుపర్వత శిఖరము నెత్తినపడినదన్న మాటయేకదా. అట్టిచో ౫౦౦ లకు బదులు ౫౦౦ లు దొరికిన ఇంక చెప్పవలసినదేమి? ఇంద్రలోకములో ఇంద్రపదవిలో కూర్చున్నట్లే ఆనందింపవలెను.

మన నిజాంరాష్ట్రములో ఆర్థికస్థితి బ్రిటిషిండియాకన్న తక్కువగా నుండక పోయినను కొంతకాలానికి అ[illegible] మ్పగానుండదనిమాత్ర[illegible]ను. కాబట్టి పైనవివరించిన వాంశములను మనరాష్ట్రములో ఉద్యోగులకు ఇప్పటి బ్రిటిషిండియా రేట్లకంటె హెచ్చుగా జీతములియ్యవలసిన అవసరము కనబడదు. ఇచ్చట ప్రభువుగారియెడల, ప్రభుత్వమునెడల ప్రజలయెడను భక్తిప్రీతులు కల ఉద్యోగులు కలరు. వారందరు దేశాభివృద్ధికొరకై తమజీతములను తగ్గించుకొనుటకంగీకరింపగలరని తలతుము. ఇందుకు మనకు సమీపమందే మనరాష్ట్రమందే మంచి ఆదర్శముకూడ ఒకటి కలదు. పెయుద్యోగులు అనేకసంవత్సరములు ఖాల్సాలోపనిచేసి మంచి పరిపక్వమైన అనుభవముకలిగి యెక్కువ జీతము బొందుసమయములో పింఛను తీసికొనినవారు కొందరు సర్ఫెఖాసులో అంతములో సగము జీతములోనే పనిజేయుచున్నారు. మరియు ఇతరోద్యోగులకుకూడ సర్ఫెఖాసులో తక్కువజీతములే యివ్వబడుచున్నవి.

మనరాష్ట్రములో జీతముల తగ్గించుటకు ఇతరావసరకారణములుగూడ కలవు. మనరాష్ట్రములోకూడ బ్రిటిషిండియాలోవలె మాల్గుజారీపన్ను తక్కువ చేయవలసియుండును. మరట్వాడాలో ఖుష్కీపన్నులు తక్కువ చేయవలయును. తెలంగానాలో బావులక్రింది భూములపన్నులు ఖుష్కీధారాలుగా నుండవలెను. చెరువులక్రింది కాలువక్రిందిభూములకు నీటిపన్ను ఏర్పాటుచేసి సాధారణభూమిపన్నును వేరుచేయవలెను. అట్లుచేసిన ప్రభుత్వమునకు వసూలగు మాల్గుజారీపన్ను తక్కువగును మరియు క్రమముగా బ్రిటిషిండియాలో మద్యనిషేధము వ్యాపించుకొని మనరాష్ట్రము చుట్టును రగులుకొనినప్పుడు మనరాష్ట్రములోకూడ నేడు మైసూరులోను బరోడాలోను ప్రారంభమైనట్లుగా పూర్తిగా మద్యనిషేధము చేయకపోయిన గాకుండదేమో. అట్లుచూచిన యికముందు మూడుకోట్ల రూపాయల ఆదాయము తగ్గిపోవలసియుండును. అప్పుడీనష్టమును పూర్తిచేసికొనుటెట్లు అనుప్రశ్న వచ్చును.

అందుకొరకే జీతముల కోత ఒక విధము. రెండవది ఆదాయపు పన్ను విధించుట. రాష్ట్రములో అందరికన్న హెచ్చులాభము సుఖముగా కూర్చున్నచోట సంపాదించు వ్యాపారులు వడ్డీలవల్ల, వ్యాపారమువల్ల, బ్యాంకులవల్ల, కార్ఖానాల వల్ల. నానారీతుల అందరికన్న హెచ్చు లాభమును సుఖముగా కూర్చున్న చోటనే సంపాదించుచు ఆనందించువ్యాపారస్థులున్నారు. వారికి ఆదాయముపన్ను లేనేలేదు వారినుండి ఎందుకుఆదాయముపన్నులాగకూడదు? ఈ ప్రకారము మన పరిపాలనలో మార్పుయివనాడు కాకున్న ఇంక నాలుగైదు ఏండ్లకైనను చేయవలసి వచ్చునేమో. అందుకై యిప్పటినుండి మె నష్టపడుచుండిన బాగుండునని సూచించుచున్నాము.

దేవాలయమునకు సున్నము కొట్టించుటకు అనుమతి!

మేము భువనగిరినుండి మాస్వకీయ విలేఖరి తెలిపిన ఒకఅంశమును అధికారుల దృష్టికి తేగోరెదము. అది ౪౪ వ సంచికలో ప్రకటించబడినది ఆవూరిలో భాద్రపదబహుళ ఏకాదశినాడు రణకవాడలో శివాలయమునకు చాకలివాండ్రు సున్నముకొట్టించి దీపము వెలిగించగా, అదితెలిసి పోలీసులు అక్రమలచేసిరని చెదరించినట్లు విలేఖరి తెలుపుచున్నాడు. చాకలివారలుచేసినపనిలోతప్పేమియో మాకు గోచరముగుటలేదు సున్నము కొట్టుటకును, దీపము వెలిగించుటకును కూడ పోలీసులఅనుమతి అవసరమేమో తెలిసికొనగోరెదము కాని అనుమతిపోరినప్పుడు, హనుమాన్ వాడలోని శివాలయముయొక్క పడిపోయినగోడను తిరిగి కట్టించుటకు కోరబడినఅనుమతివిషయమై మాపములకొలది లభించకపోయినచో ఏమి చేయవలెను?

పోలీసులకు ఇనాములు!

బొంబాయి ప్రభుత్వమువారి కమ్యూనిక్కు ఒకటి పోలీసులు దీపావళి మున్నగు పండుగసమయములలో ప్రజలనుండి ఇనాములనడిగి తీసుకొనుపద్ధతిని నిషేధింపదలచి, ఈకార్యములో ప్రజల సహకారమును కోరుచున్నది. అట్లు ఇనాములనడుగు పోలీసులకు ఆ ఇనాములనిచ్చుటకు నిరాకరించియు, అట్లు అడుగువారిలపేర్లను పై అధికారులకు తెలియబరచియు ప్రజలు ప్రభుత్వమువారి యుద్దేశ్యము నెరవేరుటకు తోడ్పడవలసినదిగ అందు సూచించబడినది.

నిజముగా ఇట్టి ఇనాములిచ్చుపద్ధతిగాని, ఇనాములు తీసికొనుపద్ధతిగాని తప్పక నిషేధింపదగినదే. ఈఇనాములు పోలీసుల 'నిష్పక్ష పాతత్వము' ను ఎప్పటికైనను చెరచజాలినట్టివి. ఇనాములిచ్చినవారు తప్పుచేసి తప్పించుకొనవచ్చును. ఇనాములిచ్చినవాడు తాను ఎవరినిగాని తనకు ఇష్టుడు కానివానిని పీడించదలచిన, అందుకు పోలీసు సహాయము పొందవచ్చును ఈదెబ్బతో పౌరహాటుససంభవించిన తప్పునకు దురుద్దేశ్యముఅంటగట్టబడును ఈప్రకారముగ ఎంతదూరమైనను చెప్పవచ్చును. మొత్తముమీద ఇనాములు, విశేషించి పోలీసులను అవినీతిలోదించుటకు గట్టివి. కాబట్టి బొంబాయి ప్రభుత్వమువారు చాల మంచిపని చేసినారు. కాని ప్రజలలో కట్టుఉండి ఆకట్టుపై ఇట్టిదురాచారములను లేకుండ చేయవలెనని పవిత్రశ్రద్ధ పుట్టినప్పుడుగాని ఈ ప్రయత్నములో సంపూర్ణజయముకలుగదు.

అలీఘడు ముసల్మానుల నిర్ణయము

౧౨ ఏండ్లుగా జిల్లాఅధికారులు అనుమతించని కారణముచే ఆగియుండిన రామలీలోత్సవ సందర్భమున ఈసారి మసీదులవద్ద హిందువులు బాజాలు మున్నగువాద్యములు వాయించుకొనుటకు తమకెట్టియాక్షేపణగాని లేదని ఒక బహిరంగసభలో అనేకులు ముసల్మానులు అభయ మొసగుటయేగాక తాముసు ఆఉత్సవమందు సంతోషముతో పాల్గొనుటకు నిశ్చయించుకొనినందుకు, వారిఉదారబుద్ధిని ఎంత అభినందించినను తక్కువయే యగును. ఇట్టిఉదారబుద్ధి అన్నివిషయములందును హిందూముసల్మానులలో పలుకుబడిగల నాయకులందరియందున్నుఉండగల రోజుకై ప్రతి జాతీయ భారతీయుడును ఎంతో ఆత్రముతో ఎదురుచూచుచుండగలడు.

కాగిదము పరిశ్రమ

హైద్రాబాదు కంస్ట్రాక్షన్ కంపెనివారు కొంతకాలమునుండి రాష్ట్రమునందు యీ పరిశ్రమ ప్రారంభించబడయునని తీవ్రముగా ప్రయత్నించుచున్నారు. రాష్ట్రమునందు పరిశ్రమైన కర్మాగారమొకటి స్థాపించవలయునవియు, దానికిగాను ఆలోచనలు జరుపుటకు నిజాం ప్రభుత్వమందలి కాగిదపు పరిశ్రమ నిపుణులగు నివా మెుద్దీన్ గారిని విచారించిరి, అనేక వ్యయప్రయాసములు భరించి కలకత్తాయందలి కన్సల్టింగు యింజనీయరులను డబ్లు కె. అల్కాక్ గారి సేవలవలన లాభముగడించుటకు నిశ్చయించి వారిని కలకత్తానుండి రప్పించి రాష్ట్రమందలి అదిలాబాద అడవులన్నియు తిరిగిచూచిరి

కర్మాగారము సిరిపురమునందు "ది హైద్రాబాద పల్ప్ అండ్ పేపర్ కంపెని లిమిటెడ్" నామముతో స్థాపించుటకు నిశ్చయింపబడినది మూలధనము సుమారు ౫౦ లక్షలుండును ఇది రెండుకోట్లవరకు హెచ్చింపబడగలదు. వాటాలపై ధనము సమకూర్చబడనున్నది ప్రభుత్వము వారు సుమారు ౧౦ లక్షల రూపాయలవాటాలు కొనుటకు నిశ్చయించిరటుల తెలియుచున్నది

పోస్టులవి [illegible] హైద్రాబాద కంస్ట్రాక్షన్ కంపెని లిమిటెడు" వారి కర్మాగారమునకు మేనేజింగు ఏజెంటుగా నుండెదరు. పనిత్వరలో ప్రారంభించనున్నటుల తెలియుచున్నది.

సర్ అక్బరు ప్రకటన:

ఆంధ్ర మహాసభ కొక సూచన

ఆంధ్రుల స్థితి, పరపతికి అనుకూలంగావుండే రాజ్యాంగాన్ని చిత్రింపజేయాలి.

గత మాసంలో సమావేశమైన ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశంలో, శాసనసభా సంస్కరణలకై నెలకొల్పబడ్డ అయ్యంగారు కమిటీ విషయంలో అవలంబింపవలసిన విధానాన్నిగూర్చి ఆలోచించేందుకు కార్యకారిణీ సభకు అధికారం యివ్వబడింది" అని రాష్ట్రేతర పత్రికల్లో ప్రకటింపబడ్డట్టు జ్ఞాపకం,

మన ప్రభుత్వం రాజ్యాంగ సంస్కరణలకోసం ఒక అధికార, అధికారేతర సభ్యులతో కూడిన విచారణాసంఘాన్ని యేర్పాటు చేయబోతున్నారనేవార్త రాష్ట్రీయ, రాష్ట్రేతర పత్రికల్లో ప్రకటింపబడగానే ప్రజల్లో నూతనోత్సాహం, ఉద్రేకం ప్రజ్వరిల్లింది. కాని ప్రభుత్వంవారు గావించిన ప్రకటన తర్వాత ప్రజా నాయకులకేగాక, ఎంతోకాలం మన రాష్ట్రానికి సేవలు అద్వితీయంగా నేరవేర్చిన రాజాబహదురు కృష్ణమాచార్యులు వారిలాంటి వారికికూడా సంపూర్ణ నిరుత్సాహం, అసంతృప్తి కలిగింది

ఈవిధంగా ఈ ప్రకటనయే కర్తాస్ని, ఏ సంస్థను సంతృప్తి పరచలేకపోయింది.

ఈ సమయంలో ఆంధ్రమహాసభవారు యే విధానాన్ని అవలంబించి రాష్ట్రీయాంధ్రుల పురోభివృద్ధికి కారకులవుతారనేదే ముఖ్య ప్రశ్న.

ఆంధ్రమహాసభ ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి కారకులవుతారనేదే ముఖ్యప్రశ్న.

ఆంధ్రమహాసభ ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికై కృషిసల్పే ఏకైక మహాసంస్థ. దేశ్భరంలు [illegible] నిజాం రాష్ట్రాంధ్రుల ప్రాతినిధ్యాన్ని వహించేదిక్కి, సామర్థ్యం, గౌరవం, కలుగజేసే మరేసంస్థకూ, సురేవర్గానికీ లేదనేవిషయం సర్వత్రా అంగీకరించిందే. నిజాంరాష్ట్రాంధ్ర వాణిని ప్రతిధ్వనింప జేయటానికి ఆంధ్రమహాసభమినహా వేరే మార్గమే లేదు,

ఆంధ్రుల స్థితి, పరపతికి అనుకూలంగా, అభివృద్ధిదాయకంగా వుండే రాజ్యాంగ స్వరూపాన్ని ప్రభుత్వంవారిముందు చిత్రింపజేసి కార్య సాఫల్యతకై కృషిసల్పడం ఆంధ్ర మహాసభవారి ధర్మమై వుంటుంది. ఈకార్యం అయ్యంగారు కమిటీకివెడికపై ప్రభుత్వంవారు తీర్మానాన్ని గావించుకొకముందే చేయవలసి వుంటుంది కావున త్వరలోనే సమావేశ కాబోయే కార్యకారిణీ సమావేశంలోనే విషయంలో చర్చించి, పరిష్కారాభి ప్రాయాన్ని ప్రకటించడం అవసరం,

ఈ రాజ్యాంగ స్వరూపంగూర్చి వివరపరిశీలించి ఒక విధానానికి వచ్చేందుకు రాజ్యాంగ సమస్యల్లో అరితేరినవారి అవసరం వుంటుంది. అందుకోసం కార్యకారిణీ సభ ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేసి వారి సమస్యను ఒప్పగించితే రాజ్యాంగ ఆంధ్రమహాసభవారకు ఉత్కృష్టమైన సూచనలను నివేదిక తయారు చేయగలుగుతారు. ఈ ఉపసంఘంలో

౧. శ్రీ మందుముల నరసింగరావుగారు
౨. శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు
౩. శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు

సభ్యులుగాను,

ఉపసంఘానికి శ్రీ ఎమ్. కోదండరామారావుగారు కార్యదర్శిగాను నియమింపబడితే తృప్తికరంగావుంటుందని అభిప్రాయం. కార్యకారిణీసభవారు అవసరమని భావిస్తే సభ్యులసంఖ్య హెచ్చింపవచ్చును

ఈ ఉపసంఘంవారి విచారణీయాంశములు, అధికారములు వివరములనుగూర్చి కార్యకారిణీసభవారు ఆలోచించి పరిష్కరించియివచ్చును

ఇట్టివిధానాన్ని అవలంబించటం ఆంధ్రమహాసభవారికి నూతనంగాదు, రాష్ట్రవిద్యాప్రణాళికా నిర్మాణంకోసం స్థాపింపబడ్డ సబ్ కమిటీ ముందు ఈ విధంగానే ఆంధ్రమహాసభా ప్రాయం ప్రకటింప బడింది.

ఈఉపసంఘంవారి నివేదిక ఆంధ్రమహాసభ సమావేశమయ్యే లోపుగా సిద్ధపడుపలచి, మహాసభా సమయంలో సర్వజనాంగీకారం కొరకు ప్రతిపాదింపబడవలయును ఇందువల్ల మహాసభాభిప్రాయంలో అరమరికలు లేక ఐక్యమై తే చేయడానికి వీలుగాఉండటమే కాకుండా నివేదికకు ఆధారమైన బలము సిద్ధిస్తుంది.

నా ఈసూచనను కార్యకారిణీ సభ్యులు ఆలోచిస్తారని, సోదరాంధ్రులు బలపరుస్తారని విశ్వసిస్తున్నాను.

యతిరాజుల [illegible] బి.ఎల్.

మాన్ డ్రిల్

యువరాజు పారితోషికము లొసగుట

బుధవారం (౧౩ అక్టోబరు) సాయంకాలము ౪ గంటలకు హైదరాబాద అధికారిక అపోహియేషన్ వారి నాల్గవ వార్షికోత్సవ మాస్ డ్రిల్ ప్రదర్శనము ఫతేమైదానమునందు జరిగినది సుమారు ౭ వేలమంది విద్యార్థులు, ౨౩ పాఠశాలలు పాల్గొనెను మైదానమంతయు ప్రజలచే క్రిక్కిరిసియుండెను

సుమారు ౪-౪½ గంటలకు బెరారుయువరాజు దంపతులు విజయముచేయు విద్యార్థులందరు కరతాళధ్వనులతో స్వాగతమిచ్చిరి, మాస్ డ్రిల్ ప్రారంభింపబడినది. బర్తాదారి (కలకత్తా) కంపెనీకు చెందిన ౧౪ రు వారి కల ప్రదర్శనానంతరము దు|రషహవార్ బేగం రాజమారికి విజయులకు పారితోషిక బహుమానములు నొసగిరి

జుడిషల్ కమీటి

జాడిషల్ కమిటి సభ్యులగు రాయ విశ్వేశ్వరనాథ బహద్దురుగారు ఉన్నత న్యాయస్థానమునకు మార్చబడుటచే వారి స్థానమున జస్టిస్ అక్బరెడ్డిగారు నియమింపబడినటుల తెలియుచున్నది.

పంచదార కర్మాగారము

ది హైద్రాబాద కంస్ట్రాక్షన్ కంపెని లిమిటెడ్ వారు హైద్రాబాద షుగర్ ఫ్యాక్టరికి మేనేజింగు యేజంట్లుగా నియమింపబడిరి.

మోటారు ట్రాన్స్పోర్టు

ఆదివరకు రాష్ట్రమందంతట రైల్వేశాఖవారి క్రింద నడుపబడుచున్న మోటారు బస్సులను ప్రస్తుతము హైద్రాబాదు బొంబాయి, మద్రాసు ట్రావంకూరులందు విమానటపాలు నడుపుచున్న టాటాకంపెనివారి యాజమాన్య మేర్పరుచుటకు ప్రభుత్వమువా రాలోచించుచున్నటుల తెలియుచున్నది దీనివలన యీ ట్రాన్స్పోర్టు వ్యయములు తగ్గునవియు, ప్రయాణీకుల యిబ్బందులు తొలగిపోవునవియు, అనేక సౌకర్యములు కలుగునని ప్రభుత్వమువా రనుకొనుచున్నటుల "షహాబ్" ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

మందిర విస్తారణ నిధి

శ్రీకృష్ణదేవరాయల ఆంధ్ర భాషానిలయము కార్యదర్శిగారు పైనిధికి ఈ విరాళములు కనూలైనటుల తెలుపుచున్నారు.

విరాళములు

(౧) రాజా వాయిని వెంకటరం గారావు బహద్దురువారు(మునగాల) ౨౫౦
(౨) రాజా సోమేశ్వరరావు బహద్దరు (దోమకొండ) ౧౦౦
(౩) ను రా శ్రీ పింగిలి కోదండరామరెడ్డిగారు దేశముఖ్ ౨౦౦
(౪) అక్కినేపల్లి జానకిరామరావుగారు జాగీర్దార్ ౨౦౦

డా. నిరాజు యోర్డంగు

జుడిషల్ కమిటిసభ్యులగు డా. నిజామత్ యోర్డంగు బహద్దురుగారి స్థానమున ఖాన్ బహద్దురు అబ్దుల్ రహీం గారు నియమింపబడిరి,

గౌ. రెసిడెంటుగారు

ఆనరబుల్ సర్ డంకన్ మెకంజీగారు ౨౨ అక్టోబరు నగరమునకు రెదరు, ౨౭ అక్టోబరు ఉదయము ౯-౫౫ గంటలకు గౌ. రెసిడెంటుగారగు మి. గ్లాన్సీ గారు నగరమునుండి వెళ్ళెదరు

బాలికలఉన్నత పాఠశాల

కార్యదర్శిగారిటుల తెలుపుచున్నారు,

గతవారములో శ్రీయుత రాయ గణపతిరావుగారు (హైకోర్టుజడ్జి) [illegible] రు. ౨౫లు విరాళముగా పంపినారు, వీరు అనవరతము నే ఇతర విద్యాసంస్థలకునూ విరాళములు పంపినట్లును, మొత్తముమీద ఆనాటి వారుపంపిన విరాళములు రు ౫౦౦ లు వరకు తెలిసినది.

మధుర విజయ ప్రభుత్వశాఖ పేష్కారులు శ్రీ మహారాజా వారుగారు తన [illegible] వారి [illegible] జన్మదినోత్సవ సందర్భమున, పేదబాలికల సహాయార్థము రు ౨౫లు శ్రీ రాజాబహద్దరు వేంకటరామారెడ్డి ఓ బి ఇగారి ద్వారా అనుగ్రహించినారు. ఇదేవిధముగా శ్రీరాణీగారు ఈసందర్భమున ఇతర సంస్థలలోని పేదబాలికల సహాయార్థము రు ౨౫౦ పంపిరని తెలిసినది.

గ్రామోద్ధరణమంటే కర్షకోద్ధరణము

రైతుఋణము సర్కారుకు చెల్లించే శిస్తుకంటె ఇరువదిరెట్లెక్కువ.

రైతుఋణబాధను తగ్గించాలంటే

రైతుసంఘములు స్థాపింపవలయును

గ్రామోద్ధరణమన్న కర్షకోద్ధరణమే యని చెప్పవచ్చును. లోకోద్ధారదాయకమగు సద్వృత్తి కలిగియుండియు రైతాంగమే నేడు ఎక్కువ కష్టములపాలై యున్నది. రైతులపాక్ష్యమే వారి పతనమునకు కారణమైయున్నది. దారిద్ర్యము, ఋణబాధ, అనారోగ్యత, త్రాగుడు, గ్రామాధికారుల నిరంకుశత్వము ఈ పతనమునకు ముఖ్యలక్షణము

నేడు కర్షకజనము నూటికి ౭౫ కంటెను ఎక్కువమంది ఋణగ్రస్థమై యున్నది ఒక రైతుయొక్క ఋణము సర్కారునకు చెల్లించు శిస్తుకంటె ఇరువది రెట్లెక్కువ యని చెప్పవచ్చును.

రైతు ఋణబాధను తగ్గించాలంటే సాహుకార్ల వివరీతవడ్డీని అన లు ఋణములను న్యాయరీతిని తగ్గించుట, మిగిలిన ఋణములను అనుకూలముగా చెల్లించునట్లు చేయుట ముఖ్యము.

ఇంతేకాక రైతులఅజ్ఞానమును తొలగించుటకు విద్యావ్యాప్తి గావించవలయును త్రాగుడు మొదలగు దురాచారములను మాపవలయును. రైతుసంఘములు స్థాపింపబడవలయును

చేయుట, ౪ ఋణప్రదాతలు లెక్కలు అర్థమగునట్లు వ్రాయుచుండునట్లు చూచుట

చెన్నరాజధానిలో ఇటువంటి వెన్నియో మార్గము లాలోచింపబడి ఆమోదింపబడినవి ఈ సందర్భములో ఒకసంఘము వారుసపాదించిన ఈ క్రింది తీర్మానములు గమనింపదగినవి -

(క) ప్రస్తుతము సాహుకార్ల చేతక్కియున్న రైతుల ఋణపత్రములను ప్రభుత్వమువారు కొని, రైతునకు నూటికి సంవత్సరమునకు 3 రూపాయలకు మించని వడ్డీపై దీర్ఘకాలపు (Long terme) అప్పుగా నివ్వవలయును ఈ పద్ధతి అమెరికా ప్రభుత్వమువారు ప్రవేశపెట్టినట్లు తెలియుచున్నది ఇటలీదేశములో రైతు ఋణము మొత్తము ౨౫ సంవత్సరములలో కిస్తుల ప్రకారము,ఎక్కువవడ్డీపై చెల్లింపబడినది ఇట్టి వీలు గాకున్నచో, నూటికి ప్రతి సంవత్సరము 3 రూపాయలకు మించని వడ్డీపద్ధతి ప్రవేశపెట్టుచు,ఆపద్ధతి వ్యాప్తమగునట్లు చట్టములచేయు పై సంఘము వారు ప్రభుత్వమును కోరియున్నారు, దీనివలనకలుగు అనుకూలములు — ఋణము చులకనగా లభించుట, పొలము యొక్క రాబడికన్న వడ్డీ ఎక్కువగా నుండుటచే సాహుకార్లను రైతుల భూములను తాకట్టుపెట్టుకొని, వానిని తమ భుక్తమునందుంచుకొనుటకైనను, అవకాశముండదు

(చ) వడ్డీని తగించుటకొరకు ఇతర దేశములకు ఇండియానుండి అప్పు ఇవ్వబడరాదు

(ట) ఋణము చెల్లింపబడనిచో, జీవితమునకు అవసరములగు వస్తువులు పశువులు, మాగాణి భూములపతుకున ౫ ఎకరములకన్నను,మెట్టభూమియైనచో ౧౦ ఎకరములకన్నను తక్కువయున్నచో జప్తి చేయరాదు

(త) దినములలో కట్టే చాక్టీలలో ర గింపు

(ప) పంటలరీమా, వ్యవసాయపు అంగళ్ల నిర్మాణము (Agricultural markets)

"ఇండియా దేశపువంపద చాల వరకు అచటి వ్యవసాయముపై ఆధారపడియున్నది అచటి పొలములే ఆర్థికసౌభాగ్యమునకు పునాదులు,

—లిన్‌లిత్గో ప్రభువు

చరిత్ర చర్వణమునైనను, ప్రాముఖ్యతనుబట్టి కొన్నివిషయములను ప్రజలకు చెవినిల్లుజేసికొని ప్రబోధించవలసియుండును అట్టివానిలో గ్రామోద్ధరణమొకటి నిన్న నేడు దానికి రాజకీయప్రాముఖ్యత వచ్చుటకు కారణము తెల్లము స్వరాజ్యసంపాదనకు పేరట చేయబడిన కృషి యంతయు మొన్న మొన్నటివరకు స్వల్పసంఖ్యాకులగు విద్యావంతుల మూలముననే చేయబడియుండెను ఇప్పుడిప్పుడే బీదరైతాంగము నుద్ధరించుటలో సార్వజనికోద్ధరణము ఇమిడియున్నదని గ్రహించి పట్టణవాసులందరు పల్లెటూళ్లకు పర్వెడుచున్నారు

భరతఖండము మొత్తమున ప్రతిశతి ౭౫ వంతునను, పల్లెటూళ్లలో ప్రతిశతి ౯౯ వంతునను వ్యవసాయమే వంశపారంపర్యముగ వచ్చుచున్న వృత్తియగుటచే గ్రామోద్ధరణమన్న కర్షకోద్ధరణమనియే చెప్పవచ్చును. లోకోద్ధారదాయకమగు సద్వృత్తి కలిగియుండియు, రైతాంగమే నేడు ఎక్కువకష్టములపాలై యున్నది దీనికికారణము పట్టణవాసుల నిదరణముకాదు వారి మార్గ్యమే వారిపతనమున కుత్తరవాది కారిజీవితమును గురించి కొన్నగా ఆలోచించినప్పుడది యొక భయంకరరూపమున మనయెదుట ప్రత్యక్షమగును దారిద్ర్యము, ఋణబాధ, అనారోగ్యత, త్రాగుడు, వీనికిదోడు గ్రామాధికారుల నిరంకుశత్వము—ఇది వారనుభవించుచున్న రోగముయొక్క లక్షణములు వీనన్నిటికి మన బీదరైతు కర్మఫలితమని తలచుకొనుచున్నాడు

వ్యవసాయము మొత్తముమీద దుఃఖాంతమగు నాటకముకాదు అతివృష్టి, అనావృష్టి—మొదలగు మానవశక్త్యాతీతములగు అరిష్టములున్నను, ఆశాపూరితములగు ప్రకరణములు పెక్కులందుగలవు, వస్తువుల సద్వినియోగపరచు యోగ్యత ముఖ్యముగ కోరదగు విషయము పంటను పంటపుపకరించు ఎరువుగమార్చుట వస్తుసద్వినియోగమున కొక ఉదాహరణము

నూతన వ్యవసాయోపకరణముల నుపయోగించుటచే రైతుదారిద్ర్యము తొలగునని అధునికుల అభిప్రాయము. కాని కాయకష్టము లక్కరలేని యంత్రముల ప్రవేశపెట్టుటచే కర్షకులలో నిరుద్యోగము హెచ్చుట నిక్కమము ఏదేశమందైనను, ముఖ్యముగా పరిశ్రమలపై నాధారపడియుండు ఐరోపాదేశములందుగూడ, తక్కువవ్యయముతో ఎక్కువఫలితము బడయునుద్దేశముతో (Industrial efficiency) మనుష్యుల కుబదులు యంత్రములనే ఎక్కువ ప్రవేశపెట్టినప్పుడు నిరుద్యోగము తప్పినదికాదు అయితే అచట సామాజికజీవనము, దానియవసరములు క్రొత్తక్రొత్తవంపదాభివృద్ధి నొందుటచే, నిత్యనూతన పరిశ్రమలపై నిరుద్యోగులు నియోగింపబడుదురు తద్వారా మనదేశమందుగూడ, ఇతరపరిశ్రమలు గాకున్నను, కేవలము గృహపరిశ్రమలవలన రైతు తనదారిద్ర్యమును బాపుకొనవచ్చును ఇట్టిపరిశ్రమలలో రాటమొకటికాని అపని ప్రస్తుతము వృద్ధస్త్రీలకు, బలహీనులకు, నియోగింపబడుచున్నది ఇదియొక గొప్ప పొరబాటు, ఎక్కువశక్తివంతులగు స్త్రీపురుషు లీపనికి పూనుకొనవలయును రాటమేగాక ఒప్పుగింపు నేతపని, కోళ్లను మేకలను పెంచుటవలనగూడ అధికలాభముకలిగి నిరుద్యోగము తప్పుచున్నది ఎల్లప్పుడు ఏదో యొకపనిచేయుచుండు అలవాటు కలుగుచున్నది, తక్కాడిన దొక్కాకును కదా!

మనరైతునకు పండించుపంటను ఇతరులకమ్ముకొని శిస్తు చెల్లించుటయే తెలియునుగాని వాణిజ్యరీత్యా ఇతరయుపయోగము తెలియదు చూడుము, జనము పండించువానికి వానితో [illegible] సంచులను చేయుట తెలియదు [illegible] వానికి బెల్లముచేయుటోపు కావు [illegible] కొన్నిబడి [illegible]

నిర్మించి, వానిపై వానిని విక్రయింపనేర్చికొనవలయును

దారిద్ర్యమువలన ఋణము,ఋణమువలన దారిద్ర్యము ఏదిహేతువో ఏదిపరిణామమో చెప్పుటకష్టము నిజముగాదో, చెట్టుముందా? విత్తనమా, నేడు కర్షకజనము నూటికి ౭౫ కన్న నెక్కువవంతున ఋణగ్రస్థమైయున్నది Banking Enquiry Committee వారి అంచనా ప్రకారము, ఇండియా దేశమంతటగల రైతు చెల్లించవలసిన ఋణము ౯౦౦ కోట్లరూపాయలనియు, ప్రతిరైతునకు సగటున ౩౦౦ రూపాయల ఋణమున్నట్లును తెలిసినది ఇందులో కమిటీవారికి తెలుపని ఋణముగూడ కొంతయుండుటచే, ఋణముయొక్క మొత్తము ౧౨౦౦ కోట్ల రూపాయలనియు, అది చక్రవడ్డీ (Compound Interest) ప్రకారము ఇంతకంటెగూడ ఎక్కువై యుండవచ్చునని వారి యూహ అనగా ఒకరైతుయొక్క ఋణము,అతడు సర్కారునకు చెల్లించుశిస్తుకంటె ఇరువదిరెట్లెక్కువయని చెప్పవచ్చును పరిస్థితులిట్లుండగా, భయంకరమగు పరివర్తనము కలుగకమానదు దీనికంతటికి కారణము ఋణప్రదాతయే పండినపంట పొలములోనుండగనే మన సాహుకారు మార్కెట్టుధరకన్న చాల తక్కువధరకు తీసికొని తన పెట్టుబడిక్రింద చెల్లుపెట్టుకొనును ఇటు రైతుకుగూడ సాహుకారుకన్న ఇతర దైవములేదు కుటుంబసంరక్షణ, పెండ్లి పేరంటములు మున్నగు సాంఘికావసరములకేది శరణ్యము?

రైతు ఋణబాధకు, ౧౯౨౯ సంవత్సరము నుండి పొడసూపిన ఆర్థికమాంద్యమొక ప్రబలకారణమని చెప్పుచున్నారు అర్థశాస్త్రవేత్తలెందరో, యెన్నియో కారణముల నిరూపించియున్నారు. మొత్తముపైన ధరలు ప్రతిశతి ౫౦ చొప్పున తగ్గినమాట సత్యము. ఇందుకు కొన్నికారణములు ౧ అవసరముకన్న ఎక్కువ ధాన్యపుపంట, ౨ యంత్రముల ప్రవేశపెట్టుటచే పనివారలందుగూడ నిరుద్యోగము, 3 సమష్టులలో నిరుద్యోగము, ౪ అంతర్జాతీయఋణముల చెల్లింపు

వీనియన్నింటిలో "అవసరముకన్న నెక్కువ ధాన్యపుపంట" యనునది ముఖ్యమైనదనవచ్చు దీనియందలి సత్యాసత్యములను గానుటకు అనేకులు పరిశ్రమించిరి కాని అందరును ఈవిషయము ఇండియాపట్ల వర్తిల్లదను తీర్మానమునకువచ్చియున్నారు ఏలనన, అనాదినుండియు బియ్యము బర్మానుండి దిగుమతియగుచు నేయున్నది ౧౯౨౯ వ సంవత్సరమునుండి మాంద్యము మొదలైనను ౧౯౩౧-౧౯౩౨ వరకు మన ఎగుమతి దిగుమతులలో, మనపంటలో నూటికి ౫౦ వంతున గరలుపడిపోవుటకు కారణము కాన్పించదు కొందరు శాస్త్రవేత్తలు, నాణెముయొక్క వలామని కారణమని చెప్పుచున్నారు. ఈవిషయము గుర్జోంద్రోనుగారి ఉత్తర హిందూస్థానపు వాణిజ్య సంఘమునకు వ్రాసిన యొకలేఖవలన ధృడమగుచున్నది వారిట్లువ్రాసియున్నారు ౧౯౨౬ నుండి ౧౯౩౦వరకు నాణెములు నూటికి ౭౫ వంతున ఎక్కువ చెలామణి(Issue) చేయబడినవి దీనికి ప్రతిఫలముగా ౧౯౧౯లో ధరలు పెరిగినవి ధరలు పెరుగుటచే నాణెముల అవసరము ఎక్కువగుటగూడ ఒక ఆర్థిక సత్యము ౧౯౧౮లో మొత్తము నాణెములు ౧౫ కోట్లుండెను ౧౯౨౦వరకు అవి ౨౫ కోట్ల వరకు పెరిగింపబడినవి అనగా నూటికి ౧౫౦ చొప్పున ఎక్కువచేయబడినవి ౧౯౨౦ మొదటి జనవరినుండి ౯ ఫిబ్రవరి ౧౯౩౧ లోపుగ నాణెములు ౧౫౦ కోట్లవరకు తేబడినవి తత్సంబంధముతో బాటు ధరలు పడిపోవుటయు కాన్పించినది మాసనకోటిలో, వివిధవృత్తులవారలున్నను, ఆర్థిక మాంద్యమునకు ఎక్కువ గురియైనది మనబీదరైతే!

ఋణ పరిహారమునుగురించి ప్రభువులు ఎన్నియోమార్గముల సూచించియున్నారు అందు సహకారసంఘములు ముఖ్యములు ఇవి ఋణప్రదాతల వ్రిప్పట్లలో చిక్కి కంరగత ప్రాణులైయున్న కర్షకులను ఏకైక శరణ్యమైనను, జన సామాన్యమునకు వీనిలాభములింకను తెలియలేదు అప్పిచ్చు సంస్థలనిమాత్రమే తెలిసి

నవి వీనివలన పొందిన ద్రవ్యమంతయును వ్యవసాయేతర (Un-Productive)పనులలో వినియోగించుకొనుటచే ఆ ఋణము అట్లేనిలిచిపోవుటయును, మరింత పెరిగిపోయెను సహకారసంఘములు రైతునకు పాశశాలవంటివి ఒకను లాభకరమగు పద్ధతుల రెండు ఒకటి ఆదాయమును పెంచుట, రెండవది వ్యయమును తగ్గించుట ఈ రెండు పాఠములను రైతుకు బాల్యమునుండియే నేర్పుచున్నాడు. సహకార సంఘములే గాక, ప్రభుత్వమువారి క్రిందిపద్ధతుల కార్యరూపమునకు వచ్చిన రైతు ఋణబాధ కొంత తగ్గింప వచ్చును.

౧ సాహుకార్లచే ప్రస్తుతము పెంచబడిన వడ్డీని తగ్గింపునట్లుచూచి, ముందువడ్డీ సరసముగనుండునట్లు చేయవలయును ౨ అసలు ఋణమును న్యాయరీతిని తగ్గించుట, 3 మిగిలిన ఋణమును అనుకూలముగా చెల్లింపబడు ఏర్పాటు

వేచియుండుడు వేచియుండుడు !

ఫిలిం రికార్డులు

హిజ్‌మాస్టర్సువారి అమోఘమైన రికార్డులు

"తెలుగుభాషలో"

కృష్ణలీలలు — గగ్గయ్య, రామతిలకం, మాస్టర్ రాజేశ్వరరావు

మాయాబజారు — వి.వి. శాంతకుమారి, మిస్టర్ ఎ.వి. ఆత్మారాస్వామి

కనకతార — వి.వి. కమలకుమారి

ద్రౌపదీ వస్త్రాపహరణము మొదలైనవి,

మనోరంజకములగు పాటలు యీయబడుచున్నవి.

వివరములకు —

బి. జీ. చిమల్గి

జాంబాగు, హైదరాబాదు దక్కన్.

అంగళ్ల సందర్భములో మార్గ నిర్మాణము కూడ చర్చనీయము ప్రస్తుతము రైతుపొలమే అంగడియంతటి మనచెట్టి గారి వడకే, బండ్లు,సంచులయుక్తముగా, రైతుకష్టిని కొల్లగొట్టుటయు ప్రయోజనము! కావున రైతు తన వస్తువులు ఎచట అమ్మబడునని నమ్మకముండునో అచటికి చేర్చుటకు బాటలనతి ముఖ్యము అట్లే రైల్వేవారు గూడ చార్జీలను తగించి రైతును పోషించవచ్చును

ప్రపంచమున చెప్పుచుంటిన్లు రైతుల వారిద్రవ్యమునకు వారి అజ్ఞానమే ముఖ్య కారణము దీనికొరకు రాత్రి పాఠశాలల విద్యావ్యాప్తి ఇంతేనది కాదు రమునన్నియు బాహ్యోపచారముల వంటివి వారి దురాచారములు దుర్వ్యసనములు బొదలు దివ్యశక్తి, విద్యావ్యాప్తియే యున్నది అచ్చటచ్చట పల్లెటూళ్లలో ప్రభుత్వమువారి పాఠశాలలున్నను గ్రామస్థులకు ముఖ్యముగా కర్షకజనమునకు ఉపయోగపడుచున్నది గావు ప్రాథమిక విద్యతోబాటు, పైరుపంటల సంరక్షించుకొనుటకు పశువుల పెంచుట గృహపరిశ్రమలు మున్నగు విషయములు బోధింపబడు ఏర్పాట్లు అవశ్యకము పగలంతయు పొలములలో పనిచేసి సాయంత్రము అలసివచ్చి కర్షకబాలురకే గాక, యువకులకుగూడ నుపకరించునట్లు రాత్రిపాఠశాలల స్థాపించుట చాలముఖ్యము. ఈ పనికై ఉపకారవేతనము దీసికొనుచు, పల్లెటూళ్లయందు నివాసమేర్పరచుకొన్న ఉద్యోగుల నుపయోగింపవలెను

త్రాగుడు మొదలగు దురాచారములు మాపవలెనన్న (మాన్పించుటకు) సంచార ప్రచారములమూలమున తొలగింపవలెను. వైద్యసహాయము, ఎక్కువ అందుబాటులో నుండుటకై ప్రతిపెద్దయూరు నొకచిన్న వైద్యశాలనుంచవలయును అప్పుడే మనబీదరైతు శారీరకముగా, మానసికముగా వృద్ధిపొందగలడు

రైతు సంఘములు

రైతు సంఘములనుగురించి ప్రస్తావించనిదే రైతుసమస్య ముగించదు విశేషమైనను కర్షకుల ప్రాతినిధ్యము చేయుటకు సంఘము అనివార్యములు ముఖ్యముగా వారికిని తెలియ వేయబడియుండి, ప్రభుత్వప్రతినిధులకు గ్రామాధికారుల నిరంకుశత్వమువలన నష్టపోవుచున్న బీదరైతునకు సంఘము పరమశరణ్యము ఇది ఇటీవలనే బలిగా నిర్మింపబడవలెనని మహారాష్ట్రమునకూడ ముఖ్యముగా తెలంగాణములో కొన్నిసంవత్సరములు పూర్వము అనేక సంఘములతో బాటు రైతుసంఘముల స్థాపింపబడియుండెను. అవి కొంతపనిచేసియు స్థిరత్వము లేమిచే నాశనమైపోయినవి ఇకనైనను మనరైతు మేల్కొనుగాక

— కె రావు లు.

The only Leading National Bi-weekly of the whole Andhra Desa

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 12 HYDERABAD-DECCAN Monday 18th October 1937 Number 45

ఫెడరేషను మైసూరు ఆదర్శము

ఫెడరేషన్: హైదరాబాదు

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారే పరిష్కరింపగలరు"

కార్యసంధాన మార్గములు ముగింపబడలేదని సర్ అక్బర్ విశదపరచుట

> ఫెడరేషనులో చేరుటకు చేరకుండుటకు పరిష్కరించువారు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారే ఏకైక సమర్థులు. రాజ్యపరిస్థితుల ననుసరించి భావి కార్య సంధాన మార్గము మ. ఘ. వ. నిజాం ప్రభువుగారికి ఫెడరేషనుకు అనుకూలముగా నుండునని ఆశించుచున్నాను.
> — సర్ అక్బర్ హైదరీ

సికిందరాబాదు ౧౫ అజూరు

కంటోన్మెంటు పురోద్యానవనమునందు నగరవాసుల పక్షమునుండి ప్రభుత్వ సభాధ్యక్షులగు నవాబు సర్ హైదర్ నవాజుజంగు బహద్దరు గారి గౌరవార్థమేర్పరచిన విందు అతిశైభవముగా జరిగినది సుమారు ౧౦౦౦ అతిథులకాహ్వానము అంపబడినవి విందు ౪-౩౦ గంటలకు ప్రారంభింపవలసియున్నను అతిథులాలస్యముగా వచ్చుటచే కొంతఆలస్యము జరిగినది. ఉద్యానవనమంతయు చక్కగా అలంకరింపబడియుండెను.

పౌరులపక్షమునుండి దివాన్ బహద్దుర్ ఎ వేణుగోపాల్ గారు అభినందనపత్రము చదివి సర్ అక్బర్ గారికి వెండి బంగారములతో అతినైపుణ్యముగా అమర్చబడిన ఫ్రేముతో నొసగిరి. అభినందన పత్రమునందు సర్ అక్బర్ గారు వచించిన హైద్రాబాదు సికింద్రాబాదు ప్రజల సమిష్టి పౌరసత్వము, సంయుక్త భారతీయ జాతి పరివర్తనము, ప్రభువుగారి ప్రతిభావంతమగు పాలనము కొనియాడబడినవి

కమిటీపక్షమున రాయబహద్దుర్ సేటు శ్రీకిషన్ సుఖదేవు, రాజా పన్నాలాలు పిత్తిగారలు సర్ అక్బర్ గారికి పుష్పహారము లొసగిరి.

సర్ హైదర్ నవాజు జంగుగారు ప్రజలకు తమ కృతజ్ఞతదెలుపుచు "మీ రొసగిన అభినందన పత్రమునందు రెండవ రౌండుటేబిల్ కాన్ఫరెన్సునందు హైద్రాబాదు రాయబార వర్గమువారు సలిపినకృషిని గౌరవించుచు ఫెడరల్ యిండియాయందు హైద్రాబాదు రాజ్యమొక్క స్వతంత్ర యంశముగా నుండగలదని యాశించుచు సంయుక్త భారత జాతియందీ రాజ్యము అగ్రస్థానము వహించగలదని విశ్వసించుచున్నట్లు తెలిపిరి.

కార్యసంధాన రంగము — పరిష్కారము, ముగింపువిషయము లిటుంచుచు — యీ ముఖ్య విషయముగురించి మాటాడజాలను. కాబట్టి దీనిగురించి వివరముగా నేమాటలాడుట కిచ్ఛగింపకుండుట మీరు గ్రహింపగలరు

కాని మీరాశించుచున్న విషయముగురించి ప్రత్యేకముగా రెండుమాటలు చెప్పదలచితిని

ఇదివరకు మ ఘ వ ప్రభువుగారు ఫెడరల్ తత్వము, సూత్రముల గురించి కనబరచిన సానుభూతి మీకందరికి విదితమే. ఇతర విషయములంతగా పాటింపబడని సమయములో, ఫెడరేషన్ యొక్క ఆదర్శముగా, అతిదూరాదర్శముగా నుండుటచే, యోచింపబడునప్పుడు ఆ ఫెడరేషను ఆకారమేర్పరచుటకు, దానిని గ్రహించుటకు సంస్థానాధిపతులలో మ. ఘ. వ మన ప్రభువుగారే ప్రథములుగా నుండిరి. ఇంతేగాదు ౧౯౩౦లో మన ప్రభువుగారు దానివిషయమై తమ సదభిప్రాయములు విశదీకరించిరి. ఫెడరేషనందు మనరాజ్యము చేరుటకు నిర్ణయింపబడిన కొన్నిషరతులు అంగీకరింపబడినటుల ఇండియా ప్రభుత్వ శాసనమునందుగలదు, మరికొన్ని అంగీకరింప బడవలసియున్నవి. సమయము వచ్చినప్పుడు నెరవేరగలవు అప్పుడుగాని దాని లాభనష్టము లాచిత్రమునందు ప్రదర్శితములు కాగలవు ఎంతవరకు మనషరతు లంగీకరింపబడే ననునది పరీక్షింపవచ్చును

ఎవరేఆలోచన చెప్పనీయుడు, అధికారేతర ఆలోచన యెట్టిదేకానీకానిండు, మ ఘ వ. నిజాంప్రభువుగారే దానియందు చేరుటకు, నిరాకరించుటకు యేకైక సమర్థులు.

రాష్ట్రమువలన వారికైగల బాధ్యత, పవిత్ర విశ్వాసముల గమనించి అంగీకార నిరాకరణములు పరిష్కరింపబడును

భావి కార్య సంధాన మార్గము, రాజ్య పరిస్థితుల ననుసరించి, ఫెడరేషనుకు అనుకూలముగా మ ఘ వ ప్రభువు గారి దృష్టినాకర్షించుననిఆశించుచున్నాను" అని వచించిరి

సికింద్రాబాదు పౌరులు అరసిన సౌకర్యములు త్వరలో లభించునని విశ్వాసము కలిగించుచు, ఉభయ నగరవాసుల పరస్పర సంబంధములు చక్కగా నుండుటకు సంతసము వెలిబుచ్చుచు పరమేశ్వరుడు ప్రభువుగారికి ఆయురారోగ్యములు ప్రసాదించుటకు ప్రార్థించుచు ముగించిరి

కాంగ్రెసునిర్మాణకార్యక్రమమునకు ప్రభుత్వము చేయూత నొసగును

కాంగ్రెసు పతాకము సంస్థాన పతాకముతో పోటీ చేయకూడదు

మైసూరు దీవాన్ దసరా ఉపన్యాసము

మైసూరు అక్టోబరు ౧౬ —

"మైసూరు సంస్థానము గ్రామ పునరుద్ధరణకై ౨౦ సంవత్సరములనుండి కృషిసలుపుచున్నది ఇంకను చేయవలసినపని చాలగలదు ప్రభుత్వము పట్టుదలవీడక పనిచేయుచుండును. గ్రామస్థులు నిద్రనుండి మేల్కాని తమజీవితావసరముల కనుకూలమగు మార్పును తెలిసికొనవలెను అభివృద్ధి కనుకూలములగు అవకాశముల నన్నిటిని ప్రభుత్వము వారొసగెదరు. వానిని సద్వినియోగపరచుకొని లాభమును పొందెడి బాధ్యత ప్రజలపైగలదు" అని నేడు దసరా సందర్భమున సమావేశమైన మైసూరు ౫౭వ శాసనసభా సమావేశమునం దుపన్యసించుచు దివానులగు సర్ మిర్జా ఇస్మాయిల్ గారు ప్రకటించిరి.

దివాన్ గారు సంస్థానవాణిజ్య, వారిశ్రామికాభివృద్ధిని, రాష్ట్రీయ స్వపరిపాలనావిధానమువలన బ్రిటిషిండియా రాష్ట్రములందు గలిగిన పరివర్తనను విపులముగా వివరించుచు ప్రజాసేవకులపట్ల ప్రభుత్వమువారు నిర్బంధవిధానమును ఆచరణలో నుంచుచున్నారను ఆరోపణను ఖండించి "సంస్కరణాభిమానులు ఆందోళనసేయుచుండుటకు క్లిష్టసమస్యలేర్పడినపుడు శాంతముగా పరిష్కరించుకొనవలెను అట్లు జరుగనప్పుడు ప్రభుత్వము సంస్కరణాభిమానుల ఆందోళన నరికట్టవలసివచ్చును" అని వచించిరి

మైసూరు: జాతీయమహాసభ

సర్ ఇస్మాయిల్ గారు కాంగ్రెసు ఉద్యమమునుగూర్చి ప్రస్తావించుచు "మైసూరు సంస్థానమునకు జాతీయాభిమానము లేదని యెవరును చెప్పలేరు. అఖిలభారత సమాఖ్య సంస్థాపనయే మైసూరు ఆదర్శము జాతీయాభిమానమున్నంతమాత్రమున వ్యక్తిస్వాతంత్ర్యమును రూపుమాపుకొనవలయునని యెంచుటను లేదు సంస్థాన వ్యవహారములన్నిటిని నిర్వహించుకొను స్వాతంత్ర్యము మైసూరున కుండవలయును. సంస్థానేతరసంస్థ లవ్యవహారములలో జోక్యము కలిగించుకొనుటను సంస్థాన ప్రభుత్వము సమ్మతించదు. కాంగ్రెసు గొప్ప రాజకీయపక్షము, తదితరపక్షముల పతాకమువలెనే కాంగ్రెసుపతాకము నెగురవేసిన సంస్థానమునకెట్టి అభ్యంతరమునులేదు కాని సంస్థాన పతాకముతో పోటీచేయుటకు మాత్రము ప్రభుత్వము ఒప్పుకోదు," అని తెలిపిరి

దీవాన్ గారు ప్రజానాయకులను హెచ్చరించుచు "ప్రభుత్వమువారు కాంగ్రెసునిర్మాణ కార్యక్రమము—ఖద్దరు పరిశ్రమ, గ్రామపునరుద్ధరణ, హరిజనోద్ధరణ—కు తగినంత అవకాశమొసగుచున్నారు ఇట్టిపనులలో ప్రజల సహకారమును ప్రభుత్వమువారు సంతోషముతో స్వీకరించెదరు ఈవిషయమును కాంగ్రెసు నాయకులు అంగీకరించియే యున్నారు. తదితర ప్రజాసేవకులును దీనిని గ్రహించవలసియున్నది సంస్థాన వ్యవహారములందు జోక్యము కల్పించుకొనకుండెడిచో అవసర సమయమున సంస్థానములు కాంగ్రెసునకు చేయూత నొసగును" అని ప్రకటించిరి

దీవాన్ సర్ మిర్జా ఇస్మాయిల్ గారు ఉపన్యాసము నొసగుటకు హాలులో ప్రవేశించగనే కాంగ్రెసు పార్టీకి చెందిన ౨౦మంది శాసన సభ్యులు మైసూరుప్రభుత్వ నిర్బంధ విధానమున కసమ్మతితెలుపుచు సభనుండి వెడలి ఉపన్యాసము ముగిసినపిమ్మట "మహారాజాకీజై" "కాంగ్రెసుకీజై" అనుధ్వనులను చెలరేగ హాలులో ప్రవేశించిరి.

మైసూరులో కాంగ్రెసు నియంత అరెస్టు

నియంతకు ప్రజాసమూహస్వాగతము

మైసూరు సంస్థాన కాంగ్రెసుసంఘముయొక్క నియంతయగు శ్రీ కె టి భాష్యం, అడ్వొకేటు శ్రీ యస్.సి. తిమ్మారెడ్డిగారలు బెంగళూరుజిల్లా మేజిస్ట్రేటు వారంటుపై శిక్షాస్మృతి ౧౨౪ ఎ సెక్షను(రాజద్రోహ నేరము) క్రింద ఈనెల ౧౫వ తేదినాడు రాజద్రోహ పూరితములగు నుపన్యాసముల నొసగిరను నేరారోపితులై అరెస్టు గావింపబడిరి

నిందితులు ౧౬వ తేదినాడు నగర మేజిస్ట్రేటు సమక్షమునకు కొనిరాబడిరి న్యాయస్థానావరణయందుగల అసంఖ్యాక ప్రజాసమూహము వీరికిగొప్ప స్వాగతము నొసగెను. శ్రీ భాష్యంగారు మేజస్ట్రేటు సమక్షమునకు కొనిరాబడగనే ప్రజాసమూహము కాంగ్రెసు గీతములను పాడెను మేజిస్ట్రేటు, న్యాయస్థానావరణయందుగల సమూహమును చెదరగొట్టవలసినదిగా రక్షకభటుల కాజ్ఞాపించిరి

శ్రీ తిమ్మారెడ్డిగారు మేజిస్ట్రేటు సమక్షమున "జవాహర్లాల్ కీజై" అని పలుకవారు హెచ్చరించిరి

సాక్షులు సిద్ధముగాలేకుండుటచే విచారణ మంగళవారమునాటికి వాయిదా వేయబడెను నిందితులు రక్షకశాఖవారి యాధీనమున నుంచబడిరి

కొలనుపాక రాజద్రోహ నేరవిచారణ

నిందితుడు భువనగిరియందే యుండవలయునను షరతు రద్దగుట.

హైకోర్టు న్యాయమూర్తుల ఆజ్ఞ

హైద్రాబాదు అజూరు ౧౫

నేడు హైకోర్టున్యాయమూర్తులగు నవాబు డాక్టరు నాజరు యారుజంగుబహదరు, మౌల్వి మీరుఅలం అలీఖాన్ సాహెబ్ సమక్షమున, విఖ్యాత రాజద్రోహ నేరారోపణ అభియోగము విచారణకు వచ్చెను,

హైకోర్టున్యాయమూర్తుల ఆజ్ఞానుసారము భువనగిరినుండి నిందితుడగు బెల్లపుకొండ లింగయ్యగారు న్యాయస్థానమునందుండిరి

నిందితుని పక్షమున న్యాయవాదులగు శ్రీ బూర్గుల రామకృష్ణారావు, కొండా వేంకటరంగారెడ్డిగారలుండిరి,

శ్రీ బి. రామకృష్ణారావుగారు వాదించుచు న్యాయస్థానమువారిఆజ్ఞానుసారము నిందితుడు వచ్చియున్నాడనియు నిందితునిపై అసత్యపూరితమైన నేరారోపణ గావింపబడినదనియు నిందితునిపై ఆరోపింపబడిన నేరమును త్రోసివేసి నిందితునికి స్వాతంత్ర్యము ప్రసాదింపవలసినదనియు కోరిరి

ప్రభుత్వపక్షమున మౌల్వీమహమ్మదు సాహెబ్ వాదించుచు పోలీసునుండి యింతవరకెట్టి వివరములు నందలేదు. కావున విచారణకు వాయిదా వేయవలయునని తెలిపిరి.

అంతపై అభియోగవిచారణ అజూరు ౨౦వ తేదికి వాయిదా వేయుచు తాలూకా మేజిస్ట్రేటుగారిచే నిందితుడు భువనగిరియందే యుండవలయునని విధింపబడినషరతును రద్దు చేయుచు న్యాయమూర్తులు ఆజ్ఞనొసగిరి,

ఈనెల ౧౪వ తేదినాడు తాలూకామేజిస్ట్రేటు కోర్టులో విచారణ జరుగును కావున నిందితుడచట హాజరు కావలయునని న్యాయమూర్తులు ఆజ్ఞాపించిరి



బెల్లపుకొండ లింగయ్యగారు

పాఠశాలల వేళలందు మార్పు

నిజాంరాష్ట్ర విద్యాశాఖ ఆలోచన

(స్వకీయవిలేఖరి)

హైదరాబాదు, అజూరు ౧౨,—

ఇటీవల తిరువాన్కూరు సంస్థానమునందు పాఠశాలల వేళలందు జరిగినమార్పు ఫలితముగా ఈరాష్ట్రమునందును పాఠశాలలవేళలమార్పు విషయము విద్యాశాఖవారి ఆలోచనయందుగలదని రూఢిగా తెలియుచున్నది ఈసందర్భమున విద్యాశాఖాధ్యక్షుల కార్యాలయమునుండి అధికారులను, ప్రధానోపాధ్యాయులను తమ అభిప్రాయములనీవిషయములో తెలుపగోరుచు వ్రాసినట్లు తెలియుచున్నది

ఇపుడు పాఠశాలలు ఉదయము ౧౦ గంటలనుండి ౧ గంటవరకు, మరల పగలు ౨ గంటలనుండి ౪ గంటలవరకునుగలవు. ముందు విద్యాశాఖవారి సూచనప్రకారము ఉదయము ౯ గంటలనుండి ౧౨ గంటలవరకును, మరల పగలు ౧ గంటనుండి ౩ గంటలవరకును నుండెడి దినసరి బాగుగానుండునా యను విషయము ఆలోచనయందు గలదు

విద్యాశాఖపక్షమున పాఠశాలోపాధ్యాయులకు వ్రాసినలేఖయందు, ఈసమస్యయొక్క ప్రాముఖ్యత ననుసరించి, దీని ఉచితానుచితములనుగూర్చి ప్రజాభిప్రాయమునుగూడా తెలిసికొనవలసినదిగా కోరబడెను

ఆరవ ఆంధ్ర మహాసభ, నిజామాబాదు

చిత్తు తీర్మానముల నంపుటకు గడువు

నిజామాబాదులో ౩, ౪, ౫ బహమన్ ౧౩౪౭ ఫ తేదులందుజరుగగనున్న ఆరవ ఆంధ్ర మహాసభలో ప్రవేశపెట్టదలచిన చిత్తు తీర్మానములను ౧౫ దై ౧౩౪౭ ఫ. లోగా హైద్రాబాదులో ఆంధ్రమహాసభా స్థాయిసంఘ కార్యాలయమునకు (నెం ౧౫౧౦/౫ B ట్రూప్ బజారు.) పంపుకొనవలసినదిగ స్థాయి సంఘ కార్యదర్శిగారు ప్రకటించుచున్నారు.

ఈసారి మహాసభ జరుగు చోటగు నిజామాబాదు హైద్రాబాదు నుండి మన్మాడుకు పోవు నైజాంరైల్వే చిన్నలైనుమీద ఒక స్టేషను స్థలముగ నుండుటయేగాక, నీటి వసతులు, విద్యుద్దీపములు, కళకళలాడు బజారు మన్నగు శోభలు, సౌకర్యములు గలిగిన పట్టణము గనుక పూర్వసభలలోకంటె ద్విగుణీకృతోత్సాహముతో ఆంధ్రసోదర సోదరీమణులందరును ఈ మహాసభలో పాల్గొనుటకు ఆహ్వానించ బడుచున్నారు.

సూఫీగారి మరణము

జిల్లారక్షక శాఖోపాధ్యక్షులగు మౌల్వి సయ్యదు ముజఫరుహుసేన్ సాహెబ్ నిన్నరాత్రి ౯ గంటలకు మరణించిరి వీరు కొన్నిదినములనుండి రాచపుండువలన బాధపడుచుండిరి. మొన్న వీరివ్యాధి అభివృద్ధియై నిన్నరాత్రి మరణించిరి

సూఫీ సాహెబ్ నల్లగొండ, ఆత్రాఫుబల్దా మెదకు జిల్లాల మొహతమీంలుగా పనిచేసి యెక్కువ ప్రఖ్యాతినిగడసిరి ఉపాధ్యక్ష పదవిని వీరు అధికసమర్థతతో నిర్వహించిరి వీరి మరణమువలన రక్షకశాఖకు తీరనినష్టము కలిగినదని తలపబడుచున్నది.

గతవత్సరము మౌతీచుకాలు సినిమా అగ్ని ప్రమాద సమయమున వీరు ఎంతోమందిని ప్రమాదమునకు లోనుగాకుండ రక్షించిరి

Printed and Publish... Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad, Editor K. Balakrishna Reddy